TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం ఫిబ్రవరి 23, 2026 | సంపుటి :01 | సంచిక :36 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుంది:

- గత పదేళ్ల నిర్లక్ష్యం: గత ప్రభుత్వం 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే, ఇప్పుడు నీటి వివాదాలే ఉండేవి కావని సీఎం అన్నారు.
- కాళేశ్వరం జం ఇతర ప్రాజెక్టులు: ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుపైనే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, మిగతా ప్రాజెక్టులను విస్మరించారని విమర్శించారు. దీనివల్ల ప్రస్తుతం భూసేకరణకు, నిర్మాణాలకు నిధుల కొరత ఏర్పడిందన్నారు.
- మరమ్మతులే లక్ష్యం: మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను ప్రభుత్వం వదిలేయదని.. నిపుణుల సూచనల మేరకు మరమ్మతులు చేసి వాటిని మళ్ళీ వినియోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు.



కన్నాయిగూడెం: గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నారు.

2లో




# నాలుగేళ్లుగా యుద్ధం..

## 4.5 లక్షలమందిపైగా సైనికులు మృతి!

రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఎంతకూ తెగడం లేదు. అమెరికా మధ్యవర్తిత్వంలో కొంతకాలంగా చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో పురోగతి లభించడం లేదు. డాన్‌బాస్‌ను తమకే వదిలేయాలని మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని కీవ్ స్పష్టం చేస్తోంది. యుద్ధం మొదలై ఈ నెల 24కు నాలుగేళ్లు పూర్తవుతున్న వేళ కొన్ని కీలక అంశాలను గమనిస్తే..

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీని ఓడించేందుకు నాటి సోవియట్ యూనియన్ 'గ్రేట్ పేట్రియాటిక్ వార్'లో భాగంగా 1,418 రోజులు పోరాడింది. ఇప్పుడు రష్యా దండయాత్ర ప్రారంభమై.. ఈ ఏడాది జనవరిలోనే 1,418 రోజులు దాటేసింది. మొదట్లో కీవ్‌ను స్వాధీనం చేసుకుని అనుకూల సర్కారును నియమించేందుకు మాస్కో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. నాలుగేళ్లవుతున్నా ఇప్పటికీ ఫలితం ఎటూ తేలడం లేదు.

### అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు.. పలువురి మృతి



2014లో ఆక్రమించిన క్రిమియా సహా 20 శాతం ఉక్రెయిన్ భూభాగం ప్రస్తుతం రష్యా నియంత్రణలో ఉంది. ప్రత్యర్థి భూభాగంలో చొచ్చుకెళ్లే విషయంలో మాస్కోకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. గత రెండేళ్లలో దొనెట్స్క్ ప్రాంతంలోకి దాదాపు 50 కి.మీ మాత్రమే వెళ్లగలిగింది. పోక్రోవ్స్క్ నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు గత రెండేళ్లుగా రోజుకు సగటున 70 మీటర్ల చొప్పున ముందుకు సాగుతోంది. రష్యా పురోగతి నత్తనడకలా ఉందని నాటో చీఫ్ మార్క్ రుత్తే ఇటీవల వ్యాఖ్యానించారు.

ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరువైపులా మృతి చెందిన, గాయపడిన, కనిపించకుండా పోయిన సైనికుల సంఖ్య సుమారు 20 లక్షలుగా ఉంటుందని అంచనా. అమెరికాకు చెందిన 'సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' మాత్రం ఈ సంఖ్య 18 లక్షలుగా ఉందని పేర్కొంది. రష్యా సైనికులు 3.25 లక్షల మంది, ఉక్రెయిన్ సైనికులు 1.40 లక్షల మంది మృతి చెందినట్లు తెలిపింది.

2లో

## జగన్.. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని క్షమాపణ కోరండి: మంత్రి మండిపల్లి




చిత్తూరు: చిత్తూరు పర్యటనలో ఏపీ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేవుడితోనే వైకాపా నీచ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. దేవుడిపై భక్తి, హిందువుల మనోభావాలపై జగన్‌కు గౌరవం లేదని ఆక్షేపించారు. " చెప్పులు వేసుకొని వేంకటేశ్వరస్వామి ఫొటోలతో నిరసన తెలిపారు. తితిదే సంప్రదాయాలు, హిందూ విశ్వాసాలపై జగన్‌కు చిన్న చూపు. పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘనత వైకాపాదే. పరకామణి కేసులో నిందితుడితో జగన్ రాజీపడ్డారు. తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, సేవా టికెట్లు అమ్ముకున్నారు. శ్రీవారి తలనీలాల అక్రమ రవాణాకు పాల్పడిన ఘనత వైకాపా నేతలది. వైకాపా హయాంలో 300కుపైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. శ్రీవారిని అవమానించిన వ్యక్తిని తితిదే ఛైర్మన్‌గా నియమించారు. దర్శనాలు, వసతి, ప్రసాదాల ధర పెంచి భక్తులపై భారం మోపారు. దేవుడితో ఆటలు ఆడినందుకే వైకాపా 11 సీట్లకు పరిమితమైంది. జగన్.. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకొని దేవుడికి క్షమాపణ కోరాలి"అని మండిపల్లి డిమాండ్ చేశారు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ.. అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు!



హైదరాబాద్: మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహారెడ్డి అలియాస్ గంగన్నతోపాటు సుమారు 20 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు సమాచారం. ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసుల ఎదుట వారు లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

దేవ్‌జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీకి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

## ప్రశ్నిస్తే దాడులు చేయడమా?: కేంద్రమంత్రి బండి సంజయ్



2లో

## శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర: నిమ్మల




2లో

## హిందువుల మనోభావాలంటే వైకాపా వారికి లెక్కేలేదు: పల్లా శ్రీనివాసరావు



2లో

విశాఖపట్నం: వైకాపా అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నేతలకు దేవుడంటే భయం, భక్తి లేవని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. హిందువుల మనోభావాలంటే వారికి లెక్కేలేదన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు



2లో

అమరావతి: ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్, 1969లోని రూల్ 3 (3) ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగనుంది.

## పేదల ఇళ్లు కూల్చి బడా బాబులకు భూములు కట్టబెట్టే కుట్ర:

- రియల్ ఎస్టేట్ మాఫియా: మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కేవలం భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ దోపిడీ చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.
- పేదల ఇళ్ల కూల్చివేత: బడా బాబులకు భూములు కట్టబెట్టడం కోసమే పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్: మూసీ సుందరణ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ దోపిడీ చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం వేసే ప్రతి అడుగు వెనుకా భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉందన్నారు.

2లో



## భూమనా నీకిది తగునా.. మిమ్మల్ని శ్రీవారు వదిలిపెట్టరు: శాప్ ఛైర్మన్ రవినాయుడు



విజయవాడ: తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వేంకటేశ్వర స్వామి వదిలిపెట్టబోరని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. భూమన తన స్వార్థ రాజకీయాల కోసం స్వామివారిని పణంగా పెడుతున్నారని మండిపడ్డారు. స్వామి వారితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. 365 రోజులూ స్వామి వారిపైనే ప్రెస్‌మీట్లు పెట్టడం భూమనకు తగునాఅని ప్రశ్నించారు. స్వామివారిని అడ్డం పెట్టుకొని రూ.కోట్లు దండుకున్నారని ఆరోపించారు. గుడిని, హుండీని, ప్రసాదాలను, చివరికి స్వామివారికి సమర్పించిన తలనీలాలను కూడా దోచేశారని దుయ్యబట్టారు.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 23, 2026

# సంపాదకీయం

## కాస్త సంస్కారం ఉండాలి!

ట్రిపుల్ ఎక్స్ సబ్బు పేరు గుర్తుందా? దుస్తులు ఉతకడానికి వాడే ఈ సబ్బు ఉత్పత్తిదారులు తమ ట్యాగ్ లైన్‌గా సంస్కారవంతమైన సబ్బు అని పెట్టుకున్నారు. ఉత్పత్తిదారులు ఈ ట్యాగ్ లైన్ ఎందుకు పెట్టుకున్నారో తెలియదు గానీ, తెలుగునాట రాజకీయాలను ఈ ట్రిపుల్ ఎక్స్ సబ్బుతో ఉతికితే సంస్కారం వస్తుందేమో అన్న ఆశ కలుగుతోంది. తెలుగు రాష్ట్రాలలో, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంస్కారం పూర్తిగా కొరవడింది. మంచీ చెడూ అన్న తేడా లేకుండా ప్రతి దాన్నీ రాజకీయం చేస్తూ హద్దూపద్దూ లేని భాషను వినియోగిస్తున్నారు. రాజకీయ పార్టీల కోసం పనిచేస్తున్న పేటీయం బ్యాచ్‌లు చెలరేగిపోతున్నాయి. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా, వైసీపీకి అనుబంధంగా పనిచేస్తున్న సోషల్ మీడియాతో పాటు పేటీఎం బ్యాచ్‌తో సృష్టించిన రచ్చ ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం మన తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈవోగా పనిచేస్తున్న మైక్రోసాఫ్ట్‌ను బిల్ గేట్స్ ప్రారంభించారు. మూడు దశాబ్దాల క్రితం బిల్ గేట్స్‌ను కలుసుకోవడం మన రాజకీయ నాయకులు మహదవకాశంగా భావించేవారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అమెరికా పర్యటనలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను కలవడానికి అష్టకష్టాలు పడ్డారు. మొత్తానికి ఆ సంస్థను ఎలాగోలా ఒప్పించి మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అప్పట్లో ఢిల్లీ వచ్చిన బిల్ గేట్స్‌ను కలవడానికి చంద్రబాబు కష్టపడాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంలో వయోభారం కారణంగా బిల్ గేట్స్ మైక్రోసాఫ్ట్ నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు. ఈ సంస్థ నాది, నా వారసులే దాన్ని నడుపుతారు అని మన దేశంలో లాగా ఆయన భావించలేదు. తన శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని నిర్ణయించుకున్నారు. బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో సేవలు అందించడం ప్రారంభించారు. వారెన్ బఫెట్‌తో కలసి ఫౌండేషన్‌కు తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు దానం చేశారు. ఇందులో ఆరు లక్షల కోట్లు బిల్ గేట్స్ వ్యక్తిగత సంపదే. ఆయన ఇప్పుడు వ్యాపారవేత్త కాదు, కేవలం సంఘ సేవకుడిగానే వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో సేవలు అందించాలన్న బృహత్తర ఆశయంతో సొంత ఆస్తిని వితరణ చేసిన బిల్ గేట్స్‌ను గౌరవించాలా? వద్దా? మన దేశంలో కూడా ఇప్పుడిప్పుడే అపర కుబేరులు కొందరు ట్రస్ట్‌లు ఏర్పాటు చేసి తమ సంపదలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. బిల్ గేట్స్ వంటి వారే వీరికి స్ఫూర్తి. ఇంత చరిత్ర ఉన్న బిల్ గేట్స్ నాలుగు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. అది కూడా మైక్రోసాఫ్ట్ ప్రతినిధిగా కాకుండా ఫౌండేషన్ ప్రతినిధిగా వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేయడానికి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టుకు ఈ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇలాంటి బిల్ గేట్స్ పర్యటనపై వైసీపీ నాయకులు, ఆ పార్టీ కోసం పనిచేస్తున్న పేటీఎం బ్యాచ్ చేస్తున్న విమర్శలు కంపరం పుట్టిస్తున్నాయి.సహాయం చేయడం కోసం వచ్చిన వారిని తిట్టడాన్ని మించిన రోత రాజకీయం ఉంటుందా? జగన్మోహన్ రెడ్డికి గానీ, ఆయన మద్దతుదారులకు గానీ బిల్ గేట్స్ చేసిన అపకారం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే సమాధానం లభించదు. జగన్ రెడ్డి వంటి ఆర్థిక నేరాల అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే కలుసుకోవడానికి బిల్ గేట్స్ వంటి వ్యక్తి అంగీకరించేవారు కారు. అలాంటి స్థాయి ఆయనది. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్ గేట్స్ పేరు కూడా ఉంది. మనుషులు అన్నాక కొందరిలో బలహీనతలు ఉండటం సహజం. ఈ బలహీనతలు వేర్వేరుగా ఉంటాయి. జగన్ రెడ్డికి సంపద పోగేసుకోవడం అనే బలహీనత ఉండటం వల్లనే కదా ఆయన అవినీతి ఆరోపణలపై విచారణ ఎదుర్కొంటున్నారు. సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న వారు కూడా ఇందుకు మినహాయింపు కాదు. రాజకీయ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు ఈ జాబితాలో ఉన్నారు. వ్యక్తిగత బలహీనతలను అధిగమించలేకపోవడం వారి బలహీనత. నైతిక విలువలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దేశాలలో వ్యక్తిగత బలహీనతలకు లొంగిపోయిన వారు భారీ మూల్యం చెల్లించుకున్నారు. ఈ క్రమంలోనే బిల్ గేట్స్ వైవాహిక జీవితం కూడా విచ్ఛిన్నమైంది. చేసిన తప్పులకు ఆయన తన భార్యకు, సమాజానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. మానసికంగా కృంగిపోతున్నారు. ఈ కారణంగానే ఢిల్లీలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సుకు ఆహ్వానం ఉన్నా ఆయన దూరంగా ఉండిపోయారు. అంటే జనంలోకి రావడానికి ఆయనకు ముఖం చెల్లడం లేదన్న మాట! నిజానికి బిల్ గేట్స్ చేసిన పని వల్ల సమాజానికి గానీ, దేశానికి గానీ నష్టం ఏమీ జరగలేదు. కేవలం నైతికతకు సంబంధించి తప్పటడుగులు వేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు. ప్రభుత్వ సంపదను దోచుకోలేదు. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్‌కు గానీ, రాష్ట్ర ప్రజలకు గానీ బిల్ గేట్స్ చేసిన అన్యాయం కూడా ఏమీ లేదు. అయినా ఆయనను వైసీపీ గ్యాంగ్ తిట్టిపోయడానికి కారణం ఏమిటి? జగన్ రెడ్డికి బిల్ గేట్స్ రాజకీయ ప్రత్యర్థి కూడా కాదే! అయినా ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఆరోపణల కారణంగా వైసీపీ రెచ్చిపోయింది. పచ్చి బూతులు తిట్టారు. దీనికి అంతటికీ కారణం బిల్ గేట్స్‌కు విలువలు లేకపోవడం కాదు. ఆయన పర్యటన వల్ల చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అన్న కడుపు మంట ప్రధాన కారణం. నైతిక విలువలే ప్రాతిపదిక అయిన పక్షంలో మన దేశంలో ప్రజా జీవితంలో కొనసాగే నైతిక అర్హత అతి కొద్ది మందికి మాత్రమే ఉంటుంది. మన దేశంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎంత మందిపై ఆర్థిక నేరాలు, క్రిమినల్ కేసులు నమోదు కాలేదు? అయినా ఏ పట్టింపూ లేకుండా వారంతా దర్జాగా పదవులు అనుభవిస్తున్నారు కదా? జైలుకు వెళ్లి రావడం ప్రత్యేక అర్హతగా మార్చుకోలేదా? ఆంధ్రప్రదేశ్‌లో బిల్ గేట్స్‌ను విమర్శించిన వైసీపీ గ్యాంగ్‌లో ఎంత మందికి ప్రజా జీవితంలో కొనసాగే నైతికత ఉంది?

## హిందువుల మనోభావాలంటే వైకాపా వారికి లెక్కేలేదు: పల్లా శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి
దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ మార్గదర్శకత్వంలో శ్రీవారి ఫొటోలతో రాజకీయం చేసే నీచానికి దిగజారారు. దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారు. శ్రీవారి పరకామణి కేసు నిందితుడు రవికుమార్‌తో రాజీ చేసుకున్నారు. తితిదే నిధులను దారిమళ్లించారు. తిరుపతి నగరపాలక సంస్థ పేరిట రూ.కోట్లు దోచేశారు" అని పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.

## ఏఐ సమిట్‌లోనూ కాంగ్రెస్ మురికి రాజకీయాలు: ప్రధాని మోదీ




మేరఠ్: దిల్లీలో నిర్వహించిన ఏఐ సమిట్‌లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. గ్లోబల్ ఈవెంట్ ఏఐ సమిట్ ను కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వేదికగా మార్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. యూపీలోని మేరఠ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఏఐ సమిట్‌లో విదేశీ అతిథులు కూర్చున్న వేదిక వద్దకు కాంగ్రెస్ నాయకులు అర్ధనగ్నంగా వచ్చి గందరగోళం సృష్టించారని తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రజల దృష్టిలో దిగజారారని.. ఇంకా ఇటువంటి పనులు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసే పనిలో కాంగ్రెస్ తీరిక లేకుండా ఉందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈవిధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని ప్రధాని విమర్శించారు. రాజకీయ విభేదాల కంటే వారు వ్యక్తిగత శత్రుత్వంపైనే దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో తనను, తన తల్లిని అవమానించారని..ఇప్పుడు ప్రపంచ నేతల ఎదుట దేశాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం దేశపరువు తీయడానికి చూస్తున్నారని దుయ్యబట్టారు.

అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రారంభించిన మోదీ

అసలేం జరిగింది..?

ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ యువజన విభాగమైన 'భారత యువజన కాంగ్రెస్ (ఐవైసీ)' కార్యకర్తలు నాటకీయ రీతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎగ్జిబిషన్ హాలు నంబరు-5లోకి ప్రవేశించిన దాదాపు 15 మంది కార్యకర్తలు.. చొక్కాలు విప్పి ఆందోళన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రానికి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న టీ-షర్ట్‌లు వారి చేతుల్లో కనిపించాయి. వారి చర్యల వల్ల కొంత సమయం పాటు సమావేశానికి అంతరాయం కలిగింది. అనంతరం భద్రతా సిబ్బంది వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదుల హతం



జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వాడ్‌లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు. వారికి జైషే మహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని చెప్పారు. భద్రతా ఏజెన్సీల ప్రాథమిక అంచనాల ప్రకారం మృతుల్లో ఒకరిని జైషే మహమ్మద్ కమాండర్ సైఫుల్లాగా భావిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే నిఘావర్గాల సమాచారం ఆధారంగా భద్రతాబలగాలు కిష్త్వాడ్‌లో ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే చత్రూ బెల్ట్‌లోని పాసెర్‌కుట్ ప్రాంతంలోని ఓ గుడిసెలో ఉగ్రవాదుల ఆచూకీని గుర్తించాయి. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గుడిసెలో మంటలు చెలరేగడంతో మృతదేహాలు కాలిపోయాయి. ఘటనాస్థలం నుంచి రెండు ఏకే-47 రైఫిల్స్, ఇతర పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

కరడుగట్టిన ఉగ్రవాది సైఫుల్లా దాదాపు ఐదేళ్ల క్రితం జమ్మూకశ్మీర్‌లోకి చొరబడినట్లు సమాచారం. అప్పటినుంచి స్థానికంగా యాక్టివ్‌గా ఉన్నాడు. 2024 జులైలో నలుగురు సైనికుల మృతికి కారణమైన దాడి సహా అనేక ఘటనలకు సూత్రధారి అనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అనేక ఎన్‌కౌంటర్‌ల నుంచి తప్పించుకున్నాడు. తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఏడుగురు జైషే మహమ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు.

## మహిళకు పార్శిల్.. అందులో పుర్రె, ఎముకలు

చెన్నై (ప్యారిస్): పార్శిల్‌లో మనిషి పుర్రె, ఎముకలు వచ్చిన ఘటన చెన్నైలోని ప్యారిస్‌లో కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్యారిస్‌లోని ఓ దుకాణంలో వ్యాసర్పాడికి చెందిన శ్రుతి అనే మహిళ పని చేస్తున్నారు. ఆ దుకాణం సెక్యూరిటీ వద్దకు ఓ వ్యక్తి వచ్చి.. శ్రుతికి ఈ పార్శిల్ వచ్చిందని ఇచ్చి వెళ్లాడు. అనంతరం ఆమెకు సెక్యూరిటీ ఆ కవర్‌ను తీసుకెళ్లి ఇవ్వగా.. అది తనది కాదని.. తీసుకునేందుకు నిరాకరించింది. దీంతో దుకాణ యజమాని అందరి సమక్షంలోనే పార్శిల్ తెరిచి చూశాడు. అందులో మనిషి పుర్రె, ఎముకలు, విభూది ఉండడం చూసి.. అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రుతి కుటుంబీకులకు, అదే షాపులో పని చేసే దినేశ్ కుటుంబీకులకు గొడవలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే ఆమెను భయపెట్టేందుకు అతను అలా చేసినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. దినేశ్, అతని అనుచరులు శ్రీనివాసన్, జోసెఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

## ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి
సునీల్‌కుమార్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం, వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసుతో పాటు అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వ్యవహారంలో సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

## నాలుగేళ్లుగా యుద్ధం.. 4.5 లక్షలమందిపైగా సైనికులు మృతి!

మొదటిపేజీ తరువాయి
రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అత్యంత వినాశకరమైన యుద్ధం ఇదే.

**దాడుల్లో డ్రోన్లదే కీలక పాత్ర..!**

యుద్ధాల విషయంలో చరిత్రలో తొలిసారి డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా రష్యా రోజూ వందలాది డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్ నుంచి తప్పించుకునేందుకు ఫైబర్ ఆప్టిక్ డ్రోన్లను వదులుతోంది. మరోవైపు.. ఉక్రెయిన్ సైతం వీటినే నమ్ముకుంది. గతంలో 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్' పేరిట ప్రత్యర్థి వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. సీ-డ్రోన్లతో అనేక రష్యన్ యుద్ధనౌకలను ముంచేసింది.నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ అగ్రరాజ్యం డెడ్‌లైన్ విధించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల వెల్లడించారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ (ఙశీఖఱశ్రీఃఎ ఎతీబఎజూ) యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.

## గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుంది: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు కట్టి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు." ఇకనైనా ప్రాజెక్టులు పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా వాటిని పట్టించుకోలేదు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉంది. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదు. కాళేశ్వరం నిరుపయోగమైనా.. అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు, తీర్పు ఇచ్చారు. పదేళ్లు వాళ్లేం చేశారో, ఈ ప్రభుత్వం ఏం చేసిందో సభలో చర్చిద్దాం. పదేళ్ల అనుభవంతో వాళ్లు సూచనలు చేస్తే.. స్వీకరిస్తాం. జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తి అసంబద్ధం. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం. ప్రజలు, నీళ్ల విషయంలో కాదు. పలు ఎన్నికల్లో ప్రజల తీర్పు చూశాక కూడా బీఆర్ఎస్ నేతలు మారలేదు. బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి.. విజ్ఞతగా వ్యవహరించాలి. సీఎం కుర్చీ ప్రతీసారి వారసత్వంగా దక్కదు. తెదేపా, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున అవకాశం ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు గాలికి వదిలేయం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి.. వినియోగంలోకి తెస్తాం. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే స్వీకరిస్తాం. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర: నిమ్మల

మొదటిపేజీ తరువాయి
పాలకొల్లు: శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర పన్నారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆక్షేపించారు. రసాయనాల మిశ్రమంతో లడ్డూలు తయారు చేశారని మండిపడ్డారు. శ్రీవారి పటాలను ప్లకార్డుల రూపంలో మండలిలో ప్రదర్శించడం దారుణమన్నారు. ప్రసాదాల్లో కుంభకోణానికి పాల్పడిన వైకాపాకి తిరుమలపై మాట్లాడే అర్హత లేదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రూ.4.43 కోట్ల విలువైన పనులకు నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ కొనుగోలుదారే కానీ, సరఫరాదారు కాదన్నారు.

## పేదల ఇళ్లు కూల్చి బడా బాబులకు భూములు కట్టబెట్టే కుట్ర: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
"పేదల ఇళ్లు కూల్చి బడాబాబులకు భూములు కట్టబెట్టే కుట్ర జరుగుతోంది. కేసీఆర్ మంచినీళు ఇచ్చి బతుకులను నిలబెడితే.. రేవంత్‌రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నారు. డీపీఆర్ లేదు.. ఎఫ్‌టీఎల్ తేలలేదు.. అనుమతులు లేవు. ఏ చట్టం ప్రకారం ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తున్నారు? మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పేదల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తాం"అని హరీశ్‌రావు అన్నారు.

## ప్రశ్నిస్తే దాడులు చేయడమా?: కేంద్రమంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి


హైదరాబాద్: ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు దాడులు చేయడమేంటని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయి. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయి. భాజపా కార్యకర్తలారా.. వీటిని అడ్డుకునేందుకు సిద్ధంకండి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలను గుర్తుంచుకోండి. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు చట్టాన్ని చేతుల్లో తీసుకోవడం దుర్మార్గం. కామారెడ్డిలో భాజపా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిపై దాడి అమానుషం. అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే. బాన్సువాడలో 70 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారు. రాళ్ల దాడి స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలేవీ?బాన్సువాడ వెళ్లేందుకు యత్నించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం అన్యాయం. ఎంఐఎంను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది" అని బండి సంజయ్ అన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కెపిహెచ్బి కాలనీ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**
భారత ప్రధాని నరేంద్ర మోడీ మనసులోని మాటలతో రూపొందిన 'మన్ కీ బాత్' కార్యక్రమం 131వ ఎపిసోడ్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం మూసాపేట్ డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై ప్రధాని సందేశాలను శ్రద్ధగా విన్నారు.
ప్రధాని నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో నేరుగా సంభాషిస్తూ సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలు, యువతకు స్ఫూర్తినిచ్చే అంశాలు, మహిళా శక్తి, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై చేసిన సూచనలు ప్రతి ఒక్కరు అమలు చేయాల్సినవేనని తెలియజేస్తూ ప్రధాని పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి, డివిజన్ లోని సీనియర్ బిజెపి నాయకులు మల్లేష్ గౌడ్, కర్క డాకయ్య, సద్గుణ రెడ్డి,శోభారాజన్, నాగరాజు, సతీష్ చారి,భాస్కర్, రమేష్ నాయర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ ఎస్ నేత ఎన్ శ్రీనివాసరావు (తులసి)



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మాధవరం కృష్ణారావు దంపతుల 38వ వివాహ మహోత్సవం సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వారిచే ఆశీర్వచనం తీసుకున్నారు.కూకట్పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం, వేదపండితులు, అర్చకులు వేద ఆశీర్వచనం, స్వామి వారి ప్రసాదం దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బి.ఆర్.ఎస్ నేత నాయినేని శ్రీనివాసరావు(తులసిరావు) ప్రత్యేకంగా వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మర్యాద అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి... బండి రమేష్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌లి పేర్కొన్నారు. బాలనగర్ డివిజన్ డి సంజీవయ్య కాలనీ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం రమేష్ నీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెపుల సాయి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా మంత్రి వినోద రావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్ష్మణ్ ట్రెజరర్ గా అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య ,థామస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట 53 మందికి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నెల్లూరు జిల్లా వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 53 మంది లబ్ధిదారులకు 43 లక్షల 20 వేల 856 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఎల్‌ఓసీ కింద 2 లక్షల 40 వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 1385 మంది దరఖాస్తుదారుల్లో 1018 మందికి మొత్తం 8 కోట్ల 21 లక్షల 26 వేల 116 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన 367 మందికి సంబంధించిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని త్వరలోనే వారికి కూడా సహాయం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో రాష్ట్రంలోనే కావలి మూడో స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. ఎంతో మంది నిరుపేదలు వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతూ సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ వర్తించని సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ముఖ్యమంత్రి సహాయం కోరితే కావలి నియోజకవర్గంలో కులమతాలు వర్గభేదాలు పార్టీలు చూడకుండా అందరికీ సీఎం సహాయ నిధి అందజేస్తున్నామని స్పష్టం చేశారు.

# కర్ణాటకలో రూ.5 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన బీజేపీ ఎమ్మెల్యే

- రహదారి పక్కన గోడ నిర్మించడంతో కాంట్రాక్టర్ నుంచి రూ.11 లక్షలు డిమాండ్
- తన ఆసుపత్రిలోనే ఎమ్మెల్యే రూ.5 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్న లోకాయుక్త
- ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు సహాయకులను అరెస్టు చేసినట్లు తెలిపిన లోకాయుక్త

**భారతీయ వెలుగు ప్రతినిధి కర్ణాటక గదగ జిల్లా**
కర్ణాటకలో కాంట్రాక్టర్ నుంచి రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా లోకాయుక్త పోలీసులు ఒక బీజేపీ ఎమ్మెల్యేను పట్టుకున్నారు. గదగ జిల్లా శిరహట్టి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాణి లంచం తీసుకుంటూ లోకాయుక్తకు చిక్కారు. రహదారి పక్కన గోడ నిర్మించిన విజయ్ పూజార్ అనే కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యే రూ.11 లక్షలు డిమాండ్ చేశారు.దీంతో విజయ్ పూజార్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. లక్ష్మేశ్వరపురలోని తన



ఆసుపత్రిలోనే ఎమ్మెల్యే రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఎమ్మెల్యేతో పాటు అతడి ఇద్దరు సహాయకులు మంజునాథ్ వాల్మీకి, గురునాయక్‌లను అరెస్టు చేశారు.
మైనర్ ఇరిగేషన్ శాఖ కింద ఉన్న రోడ్డులో గోడ నిర్మించడంతో, దీనికి క్లియరెన్స్ ఇవ్వడానికి ఎమ్మెల్యే కాంట్రాక్టర్ నుంచి రూ.11 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు లోకాయుక్త తెలిపింది. దార్వాడ లోకాయుక్త ఎస్పీ సిద్ధలింగప్ప నేతృత్వంలో అధికారులు, సిబ్బంది దాడిలో పాల్గొన్నారు.
నగదు డిమాండ్ చేస్తూ విజయ్‌కు చేసిన ఫోన్ కాల్ ఆడియో ఆధారంగా ఎమ్మెల్యేపై నిఘా పెట్టారు. అవినీతి నిరోధక చట్టం, 1988 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇచ్చారు.
ఈ అరెస్టుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. లంచం తీసుకుంటుండగా ఎమ్మెల్యే లమానీని లోకాయుక్త పట్టుకుందని అన్నారు. బీజేపీ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇతరులపై అవినీతి, లంచం ఆరోపణలు చేయడం సులభమని కానీ ఇప్పుడు వారి ఎమ్మెల్యేనే పట్టుబడ్డారని అన్నారు.

# తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

» కామారెడ్డి, బాన్సువాడ పర్యటనను అడ్డుకున్న పోలీసులు
» భూవివాదంపై కామారెడ్డిలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ
» ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు బీజేపీ నేతల అరెస్ట్

**భారతీయ వెలుగు కామారెడ్డి ప్రతినిధి**
తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. కామారెడ్డిలో నిన్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో, ఆయన అక్కడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. బాధితులను పరామర్శించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి



కామారెడ్డి, బాన్సువాడ పర్యటనకు ఆయన సిద్ధమవుతున్న సమయంలో ఇంటివద్దే నిర్బంధించారు.
శనివారం కామారెడ్డిలో భూవివాదానికి సంబంధించిన ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూకబ్జా ఆరోపణలు చేయడంతో వివాదం మొదలైంది. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ ఎమ్మెల్యే సవాల్ విసరడంతో ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవడంతో ఘర్షణ చెలరేగింది. ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నేత కారును ధ్వంసం చేసి, దాడికి పాల్పడ్డారు.
పరిస్థితి చేయిదాటడంతో పోలీసులు రంగప్రవేశం చేసి, లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. ఇరువర్గాలకు చెందిన పలువురిని అరెస్టు చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కూడా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాంచందర్ రావు పర్యటన ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావించిన పోలీసులు, ఆయన్ను హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్టు చేశారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇక తెలంగాణలో బీజేపి వర్సెస్ కాంగ్రెస్

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం వేగంగా మారుతోంది. మొన్నటి వరకు త్రిముఖ పోటీగా ఉన్న రాజకీయాలు, ఇప్పుడు క్రమంగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్న దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇటీవలి మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోగా, బీజేపీ ఆశించిన స్థాయిలో రెండో స్థానానికి చేరలేకపోయినప్పటికీ, కొన్ని కీలక ప్రాంతాల్లో పట్టు పెంచుకోవడం ద్వారా భవిష్యత్తు సవాళ్లకు సిద్ధమనే సంకేతాలను పంపింది.

## కామారెడ్డి వేదికగా కొత్త వ్యూహం

రాష్ట్ర రాజకీయాల్లో అసలు కథ కామారెడ్డి నుంచే ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. ఇక్కడ బీజేపీ అనుసరిస్తున్న దూకుడు, స్థానిక సమీకరణాలను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ చూపుతున్న శ్రద్ధ చర్చనీయాంశంగా మారింది. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంలో గతంలో కొంత వెనుకబడినప్పటికీ, ఇప్పుడు అమలు చేస్తున్న ప్లాన్ ద్వారా కాంగ్రెస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకోవాలని బీజేపీ భావిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు




పెంచుకోవడం ద్వారా కాంగ్రెస్‌తో నేరుగా తలపడేలా తన కార్యాచరణను మార్చుకుంది.

## బీఆర్ఎస్ నిమిత్త మాత్ర రాజకీయం

తెలంగాణలో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం నిమిత్త మాత్ర పాత్రకే పరిమితమైనట్లు కనిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ ప్రభావం తగ్గడం, బలమైన నేతలు పార్టీని వీడటం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. బీజేపీని గట్టిగా విమర్శించలేని పరిస్థితిలో బీఆర్ఎస్ ఉండటం, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చలేకపోవడం బీజేపీకి రాజకీయంగా కలిసివచ్చే అంశం. బీఆర్ఎస్ ఎంత దైన్య స్థితిలోకి వెళ్తే, బీజేపీకి అంతగా స్పేస్ దొరుకుతుందన్న విశ్లేషణలు నిజమవుతున్నాయి.

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ -- రేపటి పోరు

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఢీకొట్టే సత్తా కేవలం తమకే ఉందని బీజేపీ బలంగా నమ్ముతోంది. ఇందుకు తగ్గట్లుగానే క్షేత్రస్థాయిలో కేడర్‌ను సమాయత్తం చేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కొన్ని చోట్ల మూడో స్థానానికే పరిమితమైనా, ఓట్ల శాతం పరంగా మెరుగుపడటం ఆ పార్టీకి ఆశాజనకంగా మారింది. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల నాటికి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, బీఆర్ఎస్ ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోవాలనేది బీజేపీ అసలు వ్యూహం. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ కేవలం ఒక ప్రాంతీయ ఉనికిగా మాత్రమే మిగిలిపోయి, ప్రధాన రాజకీయ పోరు మొత్తం కాంగ్రెస్, బీజేపీల మధ్యే సాగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జాతీయ పార్టీల మధ్య జరిగే ఈ ఆధిపత్య పోరులో స్థానిక సమస్యల కంటే జాతీయ అంశాలు, హిందూత్వ ఎజెండా వంటివి కీలకంగా మారవచ్చు.

# వరల్డ్ అచివర్స్ అవార్డు అందుకున్న కర్క నాగరాజు

**భారతీయ వెలుగు కూకట్ పల్లి ప్రతినిధి**
కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి , పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 అందుకున్నారు. దేశరాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు.సోషల్ సర్వీస్ , ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధిలతో మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి వరల్డ్ అచివర్స్ సంస్థ వారు నన్ను అవార్డుకు ఎంపికచేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాధ్యత




పెరిగిందన్నారు. ఈ రోజు నాకు చాలా గర్వంగా మరియు భావోద్వేగంగా ఉంది. వరల్డ్ అచీవర్స్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు.
హయత్ సెంట్రిక్‌లో మాజీ భారత క్రికెటర్ చేతన్ శర్మ నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది.




సామాజిక సేవ , ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం మరియు సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం , సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను.
ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు , నా కుటుంబ




సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం మరియు నమ్మకం నా గొప్ప బలం.
నా ప్రయత్నాలను గుర్తించినందుకు వరల్డ్ అచీవర్స్ అవార్డు నిర్వాహకులకు కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి , సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు.

# నోటీసులు ధిక్కరించి ర్యాలీ అంబటి, జక్కంపూడిలపై కేసు నమోదు

**మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 8 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు.**

# నెయ్యిలో సూక్ష్మస్థాయిలో నాణ్యత తగ్గినా గుర్తించే ఈ టంగ్- ఈ నోస్ యంత్రాలు!

- తిరుమలలో రూ. 25 కోట్లతో ఏర్పాటువుతున్న అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ కు ఫ్రాన్స్ నుంచి దిగుమతి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**భారతీయ వెలుగు తిరుమల ప్రతినిధి**
తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబేటరీ సేవలు త్వరలో అందుబాటులోనికి తీసుకురాబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. భక్తులకు సురక్షితమైన, మంచి నాణ్యత కలిగిన ప్రసాదాలు, ఆహారం అందించేందుకు వీలుగా ఈ ల్యాబ్ను అత్యాధునిక పరికరాలు/యంత్రాలతో సిద్ధం చేస్తున్నారు. రూ.25 కోట్లతో ఏర్పాటవుతున్న ఈ ల్యాబ్లో స్వామి వారి ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, బాదంపప్పు, శనగలు, చక్కెర, యాలకులు, పసుపు, కారం వంటి ఆరవై రకాల ముడిసరకులు, ప్రసాదాల నాణ్యతను పరీక్షిస్తారని చెప్పారు. తిరుమలలోని ఫుడ్ ల్యాబ్రేటరీ ఏర్పాటు పనులు 90% వరకు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. ఈ ల్యాబ్ కార్యకలాపాలు వచ్చేనెల నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. కల్తీని నెయ్యిని దృష్టిలో ఉంచుకుని ఈ ల్యాబ్లో ప్రత్యేకంగా ఈ-టంగ్ అండ్ ఈ- నోస్ (ఎలక్ట్రానిక్ నోరు- ఎలక్ట్రానిక్ ముక్కు) మిషన్లను రూ.3.5 కోట్ల వ్యయంతో సమకూర్చబోతున్నామని పేర్కొన్నారు. నెయ్యి నాణ్యతలో అత్యంత సూక్ష్మస్థాయిలో లోపం ఉన్నా... ఈ-టంగ్ అండ్ ఈ-నోస్ యంత్రాలు పసిగడతాయని తెలిపారు. ఇవి అందుబాటులోనికి తెచ్చేందుకు మే వరకు సమయం పట్టే అవకాశం ఉందని సూత్రప్రాయంగా మంత్రి సత్యకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

- **అక్టోబరు, 2024లో ఎఫ్ఎస్ఎస్ఐతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి..!**

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాలు అనుసరించి తిరుమలలో ల్యాబ్ ఏర్పాటుపై భాజపా జాతీయ నాయకుడు, రాష్ట్ర మంత్రి వైద్య, ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ తనకున్న పరిచయాలతో కేంద్రంతో ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరిపారు. ఈ మేరకు ఫుడ్సేఫ్ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.23 కోట్లను మంజూరుచేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, ఎఫ్ఎస్ఎస్ఏఐ మధ్య ఒప్పందం అక్టోబరు 8, 2024న మంత్రి శ్రీ సత్యకుమార్ సమక్షంలో ఢిల్లీలో జరిగింది. అధికారులు తిరుమలలోని పిండిమిల్లు ఆవరణలో ఉన్న 12,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన పాత రెండు అంతస్తుల భవనాన్ని కేటాయించారు. దీనిని ఫుడ??యబేటరీగా తీర్చిదిద్దే పనులు కిందటేడాది జులైలో ప్రారంభమయ్యాయి.

- **50 పరికరాలు/యంత్రాలతో విరివిగా నాణ్యత పరీక్షలు**

ఈ ల్యాబ్లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, సెన్సరీ విభాగాల్లో నమూనాల పరీక్షలు జరగనున్నాయి ప్రసాదాలు, ఆహార పదారాలు, నీరు, ముడిసరకుల నాణ్యతను పరీక్షిస్తారు. ప్రసాదాలు, వాటికి వినియోగించే ముడిసరకుల్లో పురుగు మందుల అవశేషాలు, భారలోహాలు, క్రిమీకీటకాలు, యాంటీబయాటిక్స్ వంటి వాటి నమూనాలను ఈ ల్యాబ్లో పరీక్షిస్తారు. ఆహార పదార్థాలు, ప్రసాదాల్లో 200 రకాల పురుగు మందుల అవశేషాలు గుర్తించే సామర్థ్యం కలిగిన యంత్రాలు ఈ ల్యాబ్ ద్వారా అందుబాటులోనికి వస్తున్నాయి. ఈ ల్యాబ్లో తితిదే జలప్రసాదాల నమూనాలను కూడా పరీక్షిస్తారు. వీటి అన్నింటి కోసం మొత్తం 50 రకాల పరికరాలు/యంత్రాలు ఈ ఫుడ్ ల్యాబ్రేటరీలో ఉంటాయి. ఈ ల్యాబ్ నిర్వహణ కోసం వివిధ హోదాల్లో కలిపి 40 మంది ఉద్యోగులను వైద్య ఆరోగ్య శాఖ, తితిదే సంయుక్తంగా అందుబాటులోనికి తెస్తున్నాయి. ఈ ల్యాబ్ కార్యకలాపాలపై మరో ఒప్పందం వైద్య ఆరోగ్య శాఖ, తితిదే మధ్య త్వరలో జరగనుంది. తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో ల్యాబ్ల ఏర్పాటుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ వివిధ రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకుంది. అయితే ఏపీలో మాత్రమే తొలిసారిగా ఓ పుణ్యక్షేత్రంలో ల్యాబ్ అత్యాధునిక వసతులతో రాబోతుంది.

- **ఫ్రాన్స్ నుంచి ఈ-టంగ్ అండ్ ఈ-నోస్ యంత్రాలు!**

ఫ్రాన్స్లో తయారయ్యే ఈ యంత్రాన్ని తిరుమలలోని ఫుడ్ ల్యాబ్బరీలోనూ సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్న ల్యాబరేటరీలు దేశ వ్యాప్తంగా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. మనిషి ముక్కు ద్వారా వాసన, నోటి ద్వారా రుచి ఎలా చూస్తారో ఈ యంత్రాల ద్వారా ప్రసాదాలు, ఆహార పదార్థాలు, వాటి తయారీకి వినియోగించే ముడిసరకులను పరీక్షించేందుకు వీలుంది. తిరుమలలో కల్తీ నెయ్యి ఘటనను దృష్టిలో ఉంచుకుని మంత్రి సత్యకుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ మిషన్ కొనుగోలుకు అవసరమైన రూ.3.5 కోట్లను అదనంగా ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ-టంగ్, ఈ-నోస్ యంత్రాల వినియోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు కూడా ఫ్రాన్స్ నుంచి వస్తాయి.

# మీరు మందు తాగుతారా..? గ్లాస్ పట్టుకునే ముందు ఈ నిజం తెలుసుకోండి.. లేకపోతే అంతే సంగతులు..

వారమంతా ఆఫీసు పనులతో బిజీ.. వీకెండ్ వస్తే చాలు ఫ్రెండ్స్‌తో పార్టీ.. నేను రోజూ తాగనుగా.. వారానికి ఒక్కరోజే కదా.. నాకేం కాదు అని ధీమాగా ఉన్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే. వారమంతా తాగకుండా ఒక్కరోజే బింజ్ డ్రింకింగ్ చేయడం వల్ల మీ శరీరం లోపల జరిగే విధ్వంసం ఏంటో తెలిస్తే మీరు మళ్లీ గ్లాస్ పట్టుకోవడానికి భయపడతారు.

చాలామంది వారం మొత్తం కష్టపడి, శని లేదా ఆదివారాల్లో చిల్ అవ్వడానికి మద్యాన్ని ఆశ్రయిస్తుంటారు. రోజూ తాగడం లేదు కదా.. వారానికి ఒక్కరోజే కదా.. ఏమవుతుందిలే అని సరిపెట్టుకుంటారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఒక వ్యక్తి వారానికి 60 మి.లీ. వరకు ఆల్కహాల్ తాగితే అది చాలా మందికి సురక్షితమైన పరిమితి. కానీ అప్పుడప్పుడు తాగినా సరే, పరిమితికి మించి పెగ్గుల మీద పెగ్గులు వేస్తే అది శరీరంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలను చూపుతుంది.



బింజ్ డ్రింకింగ్: వారమంతా తాగకుండా ఒక్కరోజే భారీగా మద్యం సేవించడాన్ని బింజ్ డ్రింకింగ్ అంటారు. ఇది రోజూ కొంచెం తాగడం కంటే ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల గుండె, కాలేయంపై నేరుగా ప్రభావం పడి, దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. ఆల్కహాల్ నేరుగా రక్తంలోకి శోషించబడటం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది.

శరీరానికి కొవ్వు ముప్పు: మద్యంలో కేలరీలు చాలా ఎక్కువ. దీనికి తోడు సైడ్ డిష్‌గా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో ముఖ్యంగా పొట్ట మరియు తొడల భాగంలో కొవ్వు వేగంగా పేరుకుపోతుంది. ఇది మెటబాలిజంను నెమ్మదింపజేసి, బరువు పెరిగేలా చేస్తుంది.

ఇతర ఆరోగ్య సమస్యలు: మద్యం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. బీపీ పెరగడం, హృదయ స్పందనలో హెచ్చుతగ్గులు రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. క్రమం తప్పకుండా లేదా అధికంగా తాగడం వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతిని, మతిమరుపు వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు.

వారానికి ఒక్కసారే కదా అని అతిగా తాగడం అంటే మీ ఆరోగ్యానికి మీరే స్వయంగా రెడ్ సిగ్నల్ ఇచ్చుకోవడమే. వినోదం కోసం తాగినా, అది వ్యసనంగా మారకుండా చూసుకోవడం ఉత్తమం.

# వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పాపారాయుడు నగర్ అశోక్ గార్డెన్స్‌లో నీలం అంబూరి వారి కుటుంబ సభ్యుల వివాహ వేడుకలు ఘనంగా ఆదివారం ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులైన శాన్వి, వినయ్ కుమారులను అభినందించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

# కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ శ్రేణులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మీబాయి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన నివాసం లో వేదపండితులు తో ఆశీర్వచనలతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్ లు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, తూముకుంట మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, రామాలయ చైర్మన్ నాయినేని తులసిరావు, కశీచనపల్లి నాగరాజు, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లకు 13 ఏళ్లు.. 18 మంది మృతి, 130 మందికి గాయాలు

దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లకు నేటికి 13 ఏళ్లు పూర్తి అయింది. ఆ రోజు జరిగిన ఉగ్రదాడిలో 18 మంది దుర్మరణం చెందగా.. 130 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఎన్ఐఏ కోర్టులో హాజరు పరచగా ఉరిశిక్ష విధించింది. అయితే ఈ ఘటన జరిగి 13 ఏళ్లు గడిచినప్పటికీ.. అప్పటి గాయాలు మాత్రం ఇంకా హైదరాబాద్ నగర వాసులను వెంటాడుతున్నాయి.

అది 2013 ఫిబ్రవరి 21. సాయంత్రం 6.50 గంటలు. హైదరాబాద్ నగరంలోనే అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన దిల్‌సుఖ్‌నగర్ చిరు వ్యాపారులు, కస్టమర్లు, స్టూడెంట్లు, నగర ప్రజలతో కిక్కిరిసిపోయి ఉంది. దుకాణాల్లో షాపింగ్ చేసేందుకు వచ్చిన ప్రజలు.. కోచింగ్ సెంటర్లలో చదువుకుంటున్న విద్యార్థులు.. సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు.. రోడ్డుపై ప్రయాణించే వాహనాలు.. బస్సు ఎక్కేందుకు వేచి ఉన్న ప్రయాణికులతో సాయంత్రం రద్దీగా ఉంది. సరిగ్గా అదే సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. ఒక్కసారిగా భయాందోళనలకు గురైన స్థానికులు.. ఏం జరుగుతుందో ఆలోచించే లోపు మరోసారి శబ్దం వచ్చింది. భారీగా పేలుడు సంభవించి.. అక్కడ వాహనాలు, నిర్మాణాలు ధ్వంసం అయ్యాయి. పేలుడు ధాటికి చెల్లాచెదురైన మృతదేహాలు.. తునాతునకలు అయిన శరీరాలు.. వాటి నుంచి ఏరులై పారే రక్తంతో ఆ ప్రాంతం మొత్తం భీతావహంగా




దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన రెండు జంట బాంబు పేలుళ్ల ఘటనకు నేటితో 13 ఏళ్లు పూర్తి కావడంతో.. మరోసారి ఆ ఘటనకు సంబంధించిన గాయాలని నగరవాసులు గుర్తు చేసుకుంటున్నారు. ఆ దుర్ఘటనలో 18 మంది మృతి చెందగా.. 130 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో చాలా మంది అవయవాలను కోల్పోయి.. ఇన్నేళ్లు అయినప్పటికీ వారు అంగ వైకల్యంతో బాధపడుతున్నారు. ఈ పేలుళ్లకు ఇండియన్ ముజాహిద్దీన్ అనే ఉగ్రవాద సంస్థ పాల్పడినట్లు తెలిపింది.

బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా ఇండియన్ ముజాహిద్దీన్ ఈ బాంబు పేలుళ్లకు పాల్పడింది. ఈ పేలుళ్లకు ప్రధాన నిందితుడైన ఇండియన్ ముజాహిద్దీన్ కీలక నేత యాసిన్ భత్కల్ సహా మరో ఐదుగురు వ్యక్తులు ఈ పేలుళ్లకు పాల్పడ్డారు. హైదరాబాద్ నగర శివారు అయిన అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ఇంట్లో ఉండి వీరు బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు గుర్తించారు. రెండు పాత సైకిళ్లు, రెండు ప్రెజర్ కుక్కర్లను కొనుగోలు చేసిన ఈ ఉగ్రవాదులు.. రెండు అత్యంత శక్తివంతమైన ఐఈడీ బాంబులను అందులో అమర్చారు.

హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బాంబు పేలుళ్లకు యాసిన్ భత్కల్ ప్లాన్ చేశాడు. దానికి అనుగుణంగానే దిల్‌సుఖ్‌నగర్‌లో రెండు సైకిళ్లను పెట్టి వెళ్లిన కొద్దిసేపటికే రెండు శక్తివంతమైన బాంబులు పేలడంతో విధ్వంసం చెలరేగింది. ఈ దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఏఐ).. ఇండియన్ ముజాహిద్దీన్ పేలుళ్లకు పాల్పడినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఈ పేలుళ్ల ప్రధాన నిందితుడు యాసిన్ భత్కల్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేసి ఎన్ఐఏ కోర్టులో హాజరు పరిచింది. ఈ కేసులో ప్రత్యేక విచారణ చేపట్టిన ఎన్ఐఏ కోర్టు 2016లో ఈ ఉగ్రవాదులు అందరికీ ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. దీంతో నిందితులంతా ఉరిశిక్షను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. నిందితులకు ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. మరోవైపు.. నేటితో దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లు జరిగి 13 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా.. హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. బాంబు పేలుడు జరిగిన కోణార్క్ థియేటర్ వద్ద భారీగా పోలీసులు భద్రతను పెంచారు.

# ఘనంగా బిజెపి నేత మాధవరం కాంతారావు పుట్టినరోజు వేడుకలు...

కాంతారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...






**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహపురి కాలనీ మోతీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కాంతారావుని శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంతారావు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని రాజేశ్వరరావు ఆకాంక్షించారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 22:**
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ సి.సి. ష్రాఫ్ మెమోరియల్ హాస్పిటల్ జనరల్ మేనేజర్లు ఎ. సోమారెడ్డి, మూర్తి, శేషాద్రి అన్నారు. కాచిగూడ సి.సి. ష్రాఫ్ మెమోరియల్ హాస్పిటల్, నందిని రమేష్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘట్కేసర్ మండలంలోని వెంకటాపురం గ్రామ వార్డు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి, వారికి ఉచితంగా మందులు అందజేసి, అవసరమైన వాళ్లకు ఉచితంగా రక్త పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఉచిత శిబిరంలో ముఖ్యంగా జనరల్, మహిళలకు సంబంధిత వ్యాధు లకు, కీళ్ల సంబంధిత వ్యాధులకు, అనుభవజ్ఞులు



అయిన డాక్టర్లచే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వెంకటాపురం గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ భారతి, వరుణ్ జోషి, కోమల్ యాదవ్ పాల్గొన్నారు. హాస్పిటల్ యాజమాన్యం తరుపు నుండి జనరల్ మేనేజర్ ఎ. సోమా రెడ్డి, మూర్తి, శేషాద్రి కాచిగూడ లో మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు




బారిన పడకుం డా ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాల న్నారు. గ్రామంలోని 300 మందికి ఉచితంగా వైద్య సేవలు పొందా రు. ప్రతి ఏటా మేము ఉచిత వైద్య శిబిరం పేద ప్రజలకు అందించడం ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం క్యాంప్ కో -ఆర్డినేటర్ గా నరేంద్ర బాబు, సోలంకే విలాస్, తనుగుల చిరంజీవి, హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి యజమాని వేధింపులు

### ▪ గృహిణి ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, భారతీయ వెలుగు**
అల్వాల్ ఠాణా పరిధిలో ఇంటి యజమాని వేధింపులు తాళలేక తబస్సుమ్ (42) అనే గృహిణి ఆత్మహత్య చేసుకున్నారు. మహ్మద్ షాబీర్, తబస్సుమ్ దంపతులు నాలుగేళ్లుగా హస్మత్‌పేటలోని అబ్రహాంనగర్‌లో అద్దెకు నివసిస్తున్నారు. కొన్ని నెలలుగా ఇంటి యజమాని షబ్బీర్, ఆయన కుటుంబ సభ్యులు తబస్సుమ్‌ను అవమానిస్తూ వేధించేవారు.

దీంతో రెండు రోజుల క్రితం వేరే అద్దె ఇంటికి మారినా, వేధింపులు ఆగకపోవడంతో శుక్రవారం సాయంత్రం తబస్సుమ్ భర్తకు ఫోన్‌లో సమాచారం ఇచ్చి, దుష్ప్రచారంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు.

## మల్లాపూర్ బీజేపీ నాయకుల నిరసన



**భారతీయ వెలుగు**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వివి రావుపేట్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అరెస్టుకు నిరసనగా ఈ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, సీనియర్ నాయకుడు పెనుకుల అశోక్, వెంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, వార్డ్ మెంబర్ వేముల నరేష్ పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### ▪ మెట్టుపల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**భారతీయ వెలుగు మెట్టుపల్లి**
మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆదివారం పట్టణంలోని ఒకటో వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ తో కలిసి పర్యటించారు. వార్డులో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశం చేసిన వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరిగెల రాకేష్ కూడా పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో కరాటే విద్యార్థులకు బెల్ట్ పరీక్షలు



**భారతీయ వెలుగు మెట్టుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో జె.కె.ఎ.ఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో 43 మంది కరాటే విద్యార్థులకు బెల్ట్ మరియు ఉత్తమ ప్రతిభ పరీక్షా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ఎస్. ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో జరిగిన ఈ పరీక్షల్లో సీనియర్, జూనియర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కరాటే, ఆత్మరక్షణ విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక, మానసిక వికాసానికి దోహదపడతాయని, యువత ఆసక్తితో నేర్చుకోవాలని ప్రవీణ్ కుమార్ మాస్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాస్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో మంత్రి దామోదర్..

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ వ్యక్తిగత సహాయకులు శ్రీధర్--నాగలక్ష్మి దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని పద్మశాలి భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, శ్రీధర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పాప (తన్విక) ను ఎత్తుకుని లాలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపిన మంత్రి వారిని దీవించారు. అలాగే ఈ కార్యక్రమంలో అందోలు-జోగిపేట మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ కౌశిక రాజశేఖర్, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే నివాసంపై దాడి..

- తీవ్రంగా స్పందించిన బండి సంజయ్
- ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటి
- కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపు
- కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆరోపణ



**భారతీయ వెలుగు ప్రతినిధి కామారెడ్డి**
తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డిలో కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తతలు, ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు తదితర అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు.
ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలు ప్రతి ఒక్కరు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే ఇంటిపైనే దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇక సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాన్సువాడలో 70 మందిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. బాన్సువాడలో రాళ్లదాడి చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మజ్లిస్ పార్టీని కాపాడటానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు....

- ఐజేయు నేతలకు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి...
- అర్హులందరికీ అక్రిడేషన్ ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరలీకరణ చేస్తాం...



**భారతీయ వెలుగు ప్రతినిధి ఖమ్మం**
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల అందరికీ షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఖమ్మంలో సమాచార శాఖ , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టు లు పడుతున్న సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరికి అక్కడేషన్ కార్డులు ఇవ్వాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఇచ్చిన వారిలో టియుడబ్ల్యూజే - ఐజేయు ప్రతినిధి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామానరు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేసే ప్రతి రిపోర్టర్ కి అక్రిడేషన్ కార్డు ఇచ్చే విధంగా కృషి చేస్తానని పాల్గొన్న జర్నలిస్టు సంఘాలకు -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసునని వారు సేవలో సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా కొనియాడారు. పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని మరో నెల రోజులపాటు అక్రిడేషన్ల గడువు పొడగిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను కూడ సరలీకరణ చేస్తామనరు. యూనియన్ల ప్రతిపాదన మేరకే కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

# మల్లన్న స్వామి, అమ్మవార్ల ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి... వడ్డేపల్లి రాజేశ్వరరావు

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ చైతన్య బస్తీ లోని మైసమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయాలలో యాదవ్ బస్తికి చెందిన మల్లన్న స్వామి ఆలయములో నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయో పరిశీలిస్తూ బస్తీ వాసుల కోరిక మేరకు ఆలయ నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి సమీక్ష నిర్వహించారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మల్లన్న స్వామి, అమ్మవార్ల ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసి భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేలా



తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతుగా



అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక హెచ్చరిక!

దేశంలో డిజిటల్ మోసాలు పెరిగిపోతున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ కంటే డిజిటల్ మోసాలను కట్టడి చేయటం పోలీసులకు పెద్ద కష్టంగా మారింది. ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా సరే ఎక్కడో ఒక చోట ప్రజలు మోసపోతూనే ఉన్నారు.
ఈ క్రమంలో తాజాగా నేడు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ డిజిటల్ మోసాలపైన ప్రజలను అప్రమత్తం చేశారు.

### డిజిటల్ అరెస్ట్ పై ప్రధాని మోదీ వ్యాఖ్యలు

ప్రధానమంత్రి మన్ కి బాత్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ గురించి మరోసారి ప్రస్తావించారు. డిజిటల్ అరెస్ట్, డిజిటల్ మోసాలపై సమాజంలో ఇప్పటికే చాలా అవగాహన వచ్చిందన్నారు. అయితే ఇటువంటి సంఘటనలు ఇప్పటికీ మన చుట్టూ జరుగుతున్నాయన్నారు. ఇవి క్షమించరానివని, డిజిటల్ అరెస్టుకు, ఆర్థిక మోసానికి అమాయకులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా, అవగాహనతో ఉండటం చాలా ముఖ్యమన్నారు.



కేవైసీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ

బ్యాంకు లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ- నో యువర్ కస్టమర్- పట్ల అప్రమత్తత అత్యంత ముఖ్యమైన అంశమని ప్రధాన మంత్రి మోదీ తెలిపారు. ఈ ప్రక్రియ అందరికీ తెలిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాన్నారు. బ్యాంక్ ఖాతా సురక్షితంగా ఉండేలా బ్యాంకులు ఎప్పటికప్పుడు తిరిగి- కేవైసీ నిర్వహిస్తాయన్నారు.

### కేవైసీ పేరుతో సైబర్ మోసాలు .. జాగ్రత్త

ఇదే అవకాశంగా నేరస్థులు నకిలీ కాల్స్ చేస్తారని, ఎస్ ఎం ఎస్, లింకులను పంపుతారని, అలాంటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మీకు వచ్చే మెసేజ్ లను నమ్మొద్దని, అనుమానం ఉంటే నేరుగా బ్యాంకుకే వెళ్లి నిర్ధారించుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సందేశాన్ని గమనించి,. కేవైసీని నవీకరించుకోవాలన్నారు. కేవలం బ్యాంక్ యాప్స్ లేదా బ్రాంచ్‌ల ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

### పాస్ వర్డ్స్ తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలి

ఒకే పాస్ వర్డ్ చాలా కాలం పాటు ఉంచకుండా పాస్‌వర్డ్‌లు తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలలో అప్రమత్తతే అన్నిటి కన్నా ముఖ్యమని, కనుక ప్రజలు డిజిటల్ మోసాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్రమత్తంగా లేకుంటే మీ కష్టార్జితం సైబర్ నేరగాళ్ళ పాలు అయ్యే ప్రమాదం ఉంటుందని ప్రధాని మోడీ హెచ్చరించారు.

# కావలిలో టెక్‌స్ఫేర్ ఐటీ మరియు నాన్ ఐటీ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ప్రారంభం

### - యువత నైపుణ్యాభివృద్ధికి కొత్త దారి చూపిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాలు అత్యంత కీలకమని పేర్కొంటూ కావలి పట్టణంలో టెక్‌స్ఫేర్ ఐటీ మరియు నాన్ ఐటీ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ఘనంగా ప్రారంభమైంది. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని జీడి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా సంస్థను కావలి శాసనసభ్యురాలు కావ్య కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు. సంస్థ ప్రతినిధి తాత ప్రభాకర్ మరియు ఆయన సహచరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి కాలంలో కేవలం డిగ్రీలు సరిపోవని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన వారికే మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. కావలిలో ఇలాంటి శిక్షణా సంస్థ ప్రారంభం కావడం సంతోషకరమని, ఇది స్థానిక యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టెక్‌స్ఫేర్ సంస్థ ఆధునిక సిలబస్ తో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించింది. ఐటీ మరియు నాన్ ఐటీ విభాగాల్లో వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తెలిపింది. ప్రతి విద్యార్థి తన అభిరుచి మరియు అర్హతకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా ప్రాక్టికల్ లెర్నింగ్ పై దృష్టి సారిస్తూ రియల్ టైమ్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష అనుభవం కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రముఖ కంపెనీలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించడం తో పాటు శిక్షణ అనంతరం వంద శాతం ప్లేస్ మెంట్ సహాయం అందించనున్నట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఉద్యోగ రంగంలో పోటీ పడగల సామర్థ్యం పెంపొందించుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని సూచించారు. సర్టిఫికేషన్ తో పాటు సరైన మార్గదర్శకత్వం పొందితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. కావలి యువతకు ఈ ఇన్ స్టిట్యూట్ ఒక బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తూ సంస్థ యాజమాన్యానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. స్థానికంగా ఇలాంటి శిక్షణా కేంద్రాలు ఏర్పడడం వల్ల ఉద్యోగ అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. యువతలో కొత్త ఆశలు నింపుతూ టెక్‌స్ఫేర్ సంస్థ కావలిలో తన సేవలను ప్రారంభించింది. స్థానిక విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశంగా మారనుందని పలువురు అభిప్రాయపడ్డారు. కావలి పట్టణంలో యువత నైపుణ్యాభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమైంది. జీడి కాంప్లెక్స్ లో టెక్‌స్ఫేర్ ఐటీ మరియు నాన్ ఐటీ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కోర్సులు, రియల్ టైమ్ ప్రాజెక్టులు, ఇంటర్న్ షిప్ అవకాశాలు మరియు వంద శాతం ప్లేస్ మెంట్ సహాయంతో ఈ సంస్థ ముందుకు వస్తోంది. స్థానిక యువతకు ఇది ఒక అరుదైన అవకాశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కావలి యువత భవిష్యత్తుకు ఈ ఇన్ స్టిట్యూట్ ఒక బలమైన వేదికగా నిలవనుంది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 23, 2026

# గోపాల్పూర్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 4.5 కోట్ల నిధులతో పలు రోడ్లు డ్రైనేజీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు








» 'సీతా రామచంద్రస్వామి" ఆలయంలో ఘనంగా గజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం పరిధిలో ప్రగతి నగర్, ఎస్సీ కాలనీ, ఎల్ఐసి కాలనీ, బ్యాంకు కాలని, ఎఫ్ సి ఐ కాలని, సాయి కృష్ణ కాలనీ, సదశివ కాలనీ, మారుతీ కాలనీ, సురేంద్ర పురి కాలనీ- 1, ఉషోదయ కాలనీ, సాయి నగర్ కాలనీ, సురేంద్రపురి కాలనీ -2, పోలీస్ కాలనీ, సప్తగిరి కాలని, పరిమళ కాలనీల లో సుమారు 4.5 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత బైక్ ర్యాలీగా ప్రతి కాలనీకి వెళ్ళగా తమ అభిమాన నాయకుడికి మహిళలు మంగళ హారతులతో డప్పు సప్పుల నడుమ నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం పరిమళ కాలనీలోని 'సీతా రామచంద్రస్వామి" ఆలయంలో గజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...ప్రగతి నగర్, ఎల్ఐసి కాలనీ, సాయి నగర్, సురేంద్రపురి, పోలీస్ కాలనీ, ఎస్సీ కాలనీ, బ్యాంకు కాలనీ, ఎఫ్ సి ఐ కాలనీ, సాయి కృష్ణ కాలనీ, సదశివ కాలనీ, మారుతీ కాలనీ, సురేంద్రపురి కాలనీ-1, ఉషోదయ కాలనీ, సురేంద్రపురి కాలనీ-2, సప్తగిరి కాలనీ, పరిమళ కాలనీలలో రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలు సమస్యలనటిని త్వరితీగ తన ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు డ్రైనేజీల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ?4.5 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకుల సమన్వయం ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత, కాలనీల ప్రజలకు రవాణా సౌలభ్యం, భద్రత, నీటి నికాసు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభించి, ప్రతీ కాలనీ, ప్రతి పౌరుడికి మరింత సౌకర్యం, మంచి జీవన ప్రమాణాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అభివృద్ధి చేసే వ్యక్తికి ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా నిలవాలి. కాలనీ వాసులందరూ భవిష్యత్తు కోసం అనుసరించాల్సిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను. అభివృద్ధి, మౌలిక సౌకర్యాల పనులు వేగవంతంగా సాగేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా నిలువాలని ప్రజలను కోరారు. మేయర్ గుండు సుధారాణి, 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షులు హరిబాబు, కిసాన్ కేతు మజ్దూర్ కాంగ్రెస్ వరంగల్ చైర్మన్ వీరన్న, కాంగ్రెస్ నాయకులు చల్ల వినయ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యూత్, కాలనీ వాసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కాళీ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు

» జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్




**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 22**

బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ జన్మదినం పురస్కరించుకొని, ఆదివారం డాక్టర్ కాళీ ప్రసాద్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, బిజెపి 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న-రాంప్రసాద్ మాట్లాడుతూ.. డాక్టర్ కాళీ ప్రసాద్ సమాజ సేవలోనూ, వైద్య రంగంలోనూ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని, వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సమాజ సేవగా భావిస్తూ, నిరుపేదలకు అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అదే విధంగా, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు ఇంకా మంచి సేవలు అందించాలని వారు మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సీటు బీసీలకే ఇవ్వండి-సామాజిక న్యాయం పాటించండి

» సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీనీ కాపాడుతుంది

» పెద్దల సీటు ను, స్కాములు చేసే గద్దలకి ఇవ్వకండి!

» బీసీల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోండి, లేదంటే కాంగ్రెస్ అధోగతి పాలవడం ఖాయం



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22**

తెలంగాణ రాష్ట్రం నుండి మార్చి నెలలో భర్తీ జరిగే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీకి, ఇంకోటి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా కులగనన జరగాలని కుల గణాంకాల ఆధారంగా జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కలన్న రాహుల్ గాంధీ యొక్క మాటలు దేశంలోని 90 కోట్ల మంది బహుజనులకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో కూడా మీ మాట అమలు జరిగితేనే దేశమంతా మిమ్మల్ని విశ్వసిస్తుంది, ముఖ్యంగా మీరు అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేసే దిశగా ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదని, సామాజిక న్యాయము అమలే దేశంలో కాంగ్రెస్ పార్టీని అగ్ర భాగాన నిలబెడుతుంది. ఈ వాస్తవాన్ని మీరు గ్రహిస్తారని ఆశిస్తున్నా, ప్రస్తుతం మార్చ్ నెలలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీలకు ఇంకొకటి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించా ల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాశీ, రాజ్యసభ సీటు బడుగులకు అస్తిత్వం అయితే, అగ్రకుల ధనవంతులకు అలంకారం లాంటిది, పెద్దల సభకు పేదల అస్తిత్వం కోసం పోరాడే వారిని పంపించాలే కానీ, రాజ్యసభ సీటును అడ్డం పెట్టుకొని స్కాములు చేసే గద్దలకు అవకాశం ఇస్తే ప్రజాస్వామ్యాన్ని కునీ చేస్తారని అన్నారు. అదే బడుగులకు రాజ్యసభ సీటు మీరు కేటాయిస్తే తెలంగాణలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో అమలు చేయాలని పోరాడుతారు. మీరు అగ్రకుల ధనవంతులకు అవకాశం కల్పిస్తే రాజ్యసభ సీటుతో డిల్లీ పాలకులతో రాజీ పడి సొంత లాభం కోసం రాజ్యసభ సీటును వ్యాపారంగా మలుచుకుంటారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుండి అగ్రకులాలకు వారి జనాభా దామాషా కంటే చట్టసభలలో 60% అధికంగా ప్రాతినిధ్యం పొందుతున్నారు, పార్లమెంటులో కూడా అగ్రకులాల వారే అత్యధికంగా 80 శాతం ఉన్నారు. మళ్ళీ ఇప్పుడు రాజ్యసభ సీట్లు అగ్రకులాలకు కేటాయిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. 90 శాతం ఉన్న బహుజనుల గొంతు చట్టసభల్లో వినిపించదు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల కోసం సుదీర్ఘ కాలంగా జీవితాంతం పనిచేస్తున్న వారు అనేక మంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, అందులో అగ్రగన్యులుగా బీసీల పితామహుడుగా

వి. హనుమంతరావు, తెలంగాణ కోసం పార్లమెంట్ లో గళం విప్పిన పోరాడిన మధు యాస్కి గౌడ్ లాంటి వాళ్ళు ముందు వరసలో ఉన్నారు. ఇలాంటి వారికి మీరు రాజ్యసభ అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బీసీల విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నశీ. లేదంటే అగ్రకుల ధనవంతులకు, వ్యాపారస్తులకు, అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అధోగతి పాలవక తప్పదని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22**




ఇంటింటికి మన ఎమ్మెల్యే నాయిని అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యక్రమంలో భాగంగా.., ఆదివారం కాజీపేట 47 డివిజన్ లోని బూడిది గడ్డ, బోడగుట్ట, ఇంపీరియల్ కాలనీ, బాలాజీ నగర్ తో పాటు డివిజన్లో ఉన్న వివిధ కాలనీల సమస్యలను వాడవాడకు వెళ్లి తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఇందులో భాగంగా బూడిది గడ్డ ప్రజలు చిన్న వర్షం వస్తే చాలు ఇండ్లలోకి వర్షపు నీళ్ళు వచ్చి ఎన్నో ఇబ్బందులకు గురవుతోంది. ఈ సమస్య రైల్వే ట్రాక్ వద్ద ఉన్న భారీ డ్రైనేజ్ ఏర్పాటు కోసం రైల్వే అధికారులతో పాటు వరంగల్ నగర కమిషనర్, వరంగల్ నగర మేయర్, అధికార బృందంతో స్థానిక సమస్యలను అన్నిటిని తీర్చడానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డివిజన్ల లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా.., బోడగొట్టలో ఇంద్రమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర కమిషనర్ చాహత్ వాచ్ పై, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, అబుబకర్ 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్ మాజీ 47వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగల కుమార్ యాదవ్ తమ్ముడి మానస మధు పసునూరి మనోహర్ బర్ల రాజకుమార్ ఇప్ప శ్రీకాంత్ మైసరాపు సిరిల్ లారెన్స్ సిల్వరీ విజయభాస్కర్ పోగుల శ్రీనివాస్ శాంతినగర్ శ్రీనివాస్ లంబు రాము రాజేందర్ క్రాంతి భరత్ దువ్వ వీరేష్ పోగుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ భాషలకన్నా తెలుగు భాష గొప్పది




» వరంగల్, నల్లగొండ ఖమ్మం జిల్లాల టీచర్ నియోజకవర్గ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22**

ప్రపంచ భాషల అన్నింటికన్నా తెలుగు భాష గొప్పదని వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల టీచర్ నియోజకవర్గ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా విశ్వ విద్యాలయ తెలుగు విభాగం, వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 (ఆదివారం) నుంచి 24 తేడిల మధ్య నిర్వహిస్తున్న (3 రోజుల) ప్రారంభ కార్యక్రమం ఉదయం విశ్వ విద్యాలయ సెనెట్ హాల్లో నిర్వహించిన 3 రోజుల " చేపురి శ్రీ రామ్ శతావధానం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాషకు మాత్రమే అవధాన ప్రక్రియ వంటి విశిష్ట సాహిత్య సంప్రదాయం ఉన్నదని ఆయన తెలిపారు. తెలుగు భాష స్థాయిని తగ్గించకుండా, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భాషపై విద్యార్థుల ప్రభావం అధికంగా ఉంటుందని, తెలుగు బోధన ద్వారా మానసిక పరిపక్వత పెంపొందుతుందని పేర్కొన్నారు. మనలోని జ్ఞానాన్ని వెలికితీయడానికి అవధానం ఒక సాహసోపేతమైన ప్రక్రియ అని, పాండిత్యంలో వ్యాపార దృక్పథం ఉండకూడదని సూచించారు. ప్రతి ఒక్కరి అభిరుచిని గౌరవిస్తూ భాషను జీవంతో ఉంచాలని పిలుపు నిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ.. అవధాన ప్రక్రియ గతంలో విశేష ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కవులకు, కళలకు వరంగల్ కేంద్రంగా నిలిచిందని, పద్య కవిత్వంపై పట్టు అవధానానికి మూలాధారం అని చెప్పారు. స్వర్ణోత్సవ సంవత్సరంలో "శతావధానం" నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి మాట్లాడుతూ.. తెలుగు భాష వర్ణమాల వైభవాన్ని వివరించారు. పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు యుగంలో శతావధానం వంటి ఏకాగ్రతను పెంపొందించే కార్యక్రమాలు అత్యంత అవసరమని తెలిపారు. తెలుగు మేధస్సును ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప సాహిత్య ప్రక్రియ శతావధానం అని అన్నారు.

గిరిజా మనోహర్ బాబు యువతకు అవధాన ప్రక్రియను మరింత పరిచయం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మరుమాముల దత్తాత్రేయ శర్మ శతావధానం వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సాహిత్య ప్రక్రియ అని కొనియాడారు. నారుమంచి అనంత శర్మ పద్య బాణాలను ఎక్కుపెట్టే కళే అవధానం అని వ్యాఖ్యానించారు. ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక వాది గట్టు మహేష్ బాబు కాకతీయుల కాలం నాటి శతావధాన సంప్రదాయాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డాక్టర్ కర్రే సదాశివ, తో పాటు 100 మందికి పైగా పృచ్ఛకులు, సాహిత్యాభిమానులు, విద్యార్థులు, అతిథులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22**



దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఏటూరు నాగారం మండలం దేవాదులకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమీక్ష సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేంద్రరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గున్నాల వారి వివాహానికి ఆర్థిక భరోసా

- డ్రెస్సింగ్ టేబుల్ అందజేసిన సంస్థ ప్రతినిధులు



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 22:** సామాజిక కార్యకర్త పల్లికొండ రాజేష్ అద్వర్యంలో రామగుండం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబమైన గున్నాల రమాదేవి శ్రీనివాస్ దశీపతుల కుమార్తె శ్రీలేఖ పెళ్లి సందడిలో భాగంగా ఆదివారం దాతలు దయా అరుణ, ఎస్కె ఖలీం, తో పాటు భరోసా, త్రిశక్తి మాత స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆర్థిక భరోసగా పలువురు పుర ప్రముఖుల మధ్య డ్రెస్సింగ్ టేబుల్ అందజేజేశారు. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నూతన వధువు శ్రీలేఖ వివాహానికి ఎందరో దాతలు ముందుకు వచ్చి మేమున్నామంటూ ఆర్థిక భరోసనిచ్చి అండగా నిలిచి సహాయ సహకారాలు అందజేయడం గొప్ప విషయమని సాటి మనిషికి సహాయం చేయడంలోనే దైవత్వం ఉందని నమ్మి ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి గున్నాల వారి కుటుంబ సభ్యుల తరపున భరోసా స్వచ్ఛంద సంస్థ తరపున ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు కోల లక్ష్మణ్, భరోసా సంస్థ నిర్వాహకురాలు నసీమ, సుబోద్ స్కూల్ నిర్వాహకులు రామ్ సింగ్ సార్, బింగి నరేందర్, పల్లికొండ నరేష్ జెసి, గున్నాల శ్రీనివాస్, రఘు, జమీర్, అక్షయ్, సాయి కిరణ్,పవన్ తోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభ సమావేశం

- యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 22:** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వివిధ కళారంగాల్లో (మొత్తం 24 విభాగాలు) పని చేస్తున్న కళాకారుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశం గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కళాకారుల సమస్యలు, వారి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాలోని అన్ని రంగాల కళాకారులకు ఒక బలమైన ఐక్య వేదికగా కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కళాకారుల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కళాకారుడు జల్లారం సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని కళాకారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశం కు పక్క జిల్లాల నుండి కళాకారులు శ్రీనివాస్, గంగ భవాని లు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. (కావా) కన్వీనర్లు అశోక వేముల, బడికల గణేష్, జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, రేయ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో పెద్దపెల్లి జిల్లా ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము కుమార్ యాదవ్, సీనియర్ కళాకారులు దామెర శంకర్, వి6 శంకర్, జమ్మికుంట నుండి కళాకారులు గంగాభవాని, అచ్చ సత్యవతి, రాజేష్, గొట్టే మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం నుండిపిల్లుట్ల గ్రామంలో మల్లన్న ఎల్లమ్మ జాతరమహోత్సవలు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 22** మెదక్ జిల్లా సోంపేట మండలం పిలుట్ల గ్రామంలో ఆదివారంనుండి ప్రారంభ మైనామల్లన్న ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు గంగకు బయలుదేరిన యాదవ సంఘం, ఒగ్గు కళాకారులతో కలసి శివంపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ , గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి గారు,పిల్లి మధు సీనియర్ నాయకులు బబ్బురి వెంకటేశం పెద్దపులి అంజనేయులు గుర్రాల బాలేష్ , ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్యువ నాయకులు దినేష్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహులు యూత్ ఉపాధ్యక్షులు రవీందర్ యువ నాయకులు పిల్లి సుధాకర్ , సంద్ర విష్ణు వినయ్ గౌడ్ బండారి శ్రీకాంత్ గ్రామ పెద్దలు, గ్రామం ఆడపడుచులు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## ప్రేయసి ఆత్మహత్యతో టెక్కీ ఆత్మహత్య

భీమిలీలో విషాదం చోటుచేసుకుంది. స్థానికంగా గల ఒక హోటల్ లో శ్యాం కూమార్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఉద్యోగి మృతికి ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కొద్దిరోజుల క్రితం తన ప్రియురాలితో శ్యాంకుమార్ గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో కలత చెందిన తన ప్రియురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయమై ఆ అమ్మాయి బంధువులు శ్యాంకుమార్ పై హైదరాబాల్ లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో భయపడిన శ్యాంకుమార్ హోటల్ లో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు భావిస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. అమ్మాయి స్వస్థలం అనకాపల్లి కాగా ప్రియుడు శ్యాంకూమార్ హైదరాబాద్ కు చెందిన వాడిగా పోలీసులు తెలుస్తోంది.

# ప్రమాదవశాత్తూ భర్త మృతి..

- భర్త గాయాలను భరించలేక భార్య ఆత్మహత్య.
- ఖనిలో విషాద ఘటన



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 22:** వారిద్దరు ప్రేమించి.. ఒకరినొకరు ఇష్టపడి గుళ్లో పెళ్లిచేసుకున్నారు.ఐతే అనుకొని ప్రమాదం ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.... మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కంబాల భూమయ్యకు ముగ్గురు కూతుర్లు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడైన కంబాలనరేష్ (34)కు తన సింగరేణి వారసత్వ ఉద్యోగం ఇచ్చాడు.ఐతే నరేష్ జీడీకే 1 ఇంక్లైన్ లో ట్రామర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. నరేష్ 14 నెలల క్రితం తనకు దూరపు బంధువైన నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి మమత (30) ను వివాహం చేసుకొని ఉదయ్ నగర్ లో ఓ అద్దెయింట్లో మొదటి అంతస్తులో ఉంటున్నారు. ఈ క్రమంలో శివరాత్రి కోసం ఈ నెల భార్యాభర్తలు జాగారం ఉండి 16న కాళేశ్వరం వెళ్లి అలిసి పోయి ఇంటికి తిరిగి వచ్చారు. అలిసిపోయిన నరేష్ ఇంట్లో పడుకోగా.. మమత వారి సమీపబంధువు వద్దకు నస్పూర్ కు అదే రోజు వెళ్లింది. ఇదే సమయంలో 17 న నరేష్ నిద్రమత్తులో ,అలిసి పోయి నడుచుకుంటూ వస్తూ మెట్లపై పడి తల వెనక భాగంలో చెవులో నుంచి రక్తం కారటంతో ఇంటి యజమాని సమాచారం మేరకు మమతా తన భర్తను చికిత్స నిమిత్తం అదే రోజు మొదట సింగరేణి ఆసుపత్రికి అక్కడి నుంచి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడి వైద్యులు నరేష్ కు తలలో బలమైన గాయమైందని,రక్తం గడ్డ కట్టిందని ,సర్జరీ చేయాలని, చేసిన నరేష్ కదలడు మాట్లాడాడని తెలపటంతో మమత మనస్తాపానికి గురై అదే 17 న కరీంనగర్ లోని తీగల గుట్ట పల్లి ప్రాంతం లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య కు పాల్పడింది. నరేష్ చికిత్స పొందుతూ కరీంనగర్ లోని అదే ఆసుపత్రిలో ఆదివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతం లో మృతి చెందాడు.మృతుని తండ్రి భూమయ్య పిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ మనోహార్ కేసు నమోదు చేసుకొని నరేష్ మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ అనంతరం బంధువులకు అప్పగించారు.

# తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిరిమల్లె జయేందర్ స్వామి ఎంపిక



**.... భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 22** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సేవకుడు, జమ్మికుంట అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ స్వామి ని తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆధ్యాత్మిక వేదిక అయిన తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జిల్లాలోని అయ్యప్ప భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేయగా, అందులో భాగంగా జయేందర్ స్వామి కి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అప్పగించడం విశేషంగా నిలిచింది.

ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి సేవా సమితుల ప్రతినిధులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, సేవాదారులు హాజరై ఐక్యవేదిక భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చలు జరిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా వాకిటి భాస్కరరావు , ఉపాధ్యక్షులుగా సిరిమల్లె జయేందర్ స్వామి తో పాటు కటకం మల్లేశం, రాంచందర్ , తుమ్మల నాగేంద్రప్రసాద్, రుద్రగోని వెంకటేశం గౌడ్ ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దురుగు మహంతి మోహన్ రావు , కోశాధికారిగా వివిఆర్ఏ ప్రసాద్ ని ఎన్నుకుని పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయాల కార్యవర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో సేవా కార్యక్రమాలను నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అయ్యప్ప స్వామి దీక్షాధారుల సౌకర్యార్థం ప్రత్యేక సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, వైద్య శిబిరాలు, భక్తుల శిక్షణా శిబిరాలు, యువతకు ధార్మిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అలాగే హిందూ ధర్మ పరిరక్షణ, సాంప్రదాయ విలువల పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, భక్తుల ఐక్యత కోసం ఐక్యవేదిక పలు ప్రణాళికలను సిద్ధం చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప స్వామి ఆలయాల మధ్య పరస్పర సహకారం పెంపొందించి, ప్రతి జిల్లాలో సేవా విస్తరణకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జయేందర్ స్వామి మాట్లాడుతూ, "ఇది నాకు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, జమ్మికుంట పట్టణానికి వచ్చిన గౌరవం. భక్తుల ఆశీస్సులు, పెద్దల మార్గదర్శకత్వంతో రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తాం" అని తెలిపారు.

ఆదివారం జమ్మికుంటలో జరిగిన సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు, పట్టణ ప్రముఖులు కలిసి జయేందర్ స్వామి కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు భక్తులు మాట్లాడుతూ జయేందర్ స్వామి సేవా తపన, వినయం, సంఘటిత నాయకత్వం కారణంగానే ఈ బాధ్యత దక్కిందని కొనియాడారు.

ఈ సందర్భంగా భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా ముగించారు. జమ్మికుంట నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన జయేందర్ స్వామి ఎంపిక స్థానిక భక్తులకు ప్రేరణగా నిలుస్తూ, సేవా మార్గంలో మరిన్ని కార్యక్రమాలకు దారి చూపుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో ఏ రాజేంద్రప్రసాద్. సామల ప్రతాప్ రెడ్డి. ఇమ్మడి భాస్కర్.. దామోదర్ వెంకట్ రెడ్డి.మురళి.అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీలపై బీఆర్ఎస్ కపట ప్రేమ..

- కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్



**భారతీయ వెలుగు -హుజురాబాద్:** ముస్లింల పట్ల ప్రేమ ఉందని చెప్పుకునే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లకు నిజంగా మైనార్టీలపై చిత్తశుద్ధి ఉంటే సిరిసిల్లలో మున్సిపల్ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ పదవులు మైనార్టీలకు ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్ ప్రశ్నించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచి ఎస్సీ (జనరల్) చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముస్లిం సోదరుడికి పదవి ఇచ్చామని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాత్రం మైనార్టీ వర్గానికి ఆ అవకాశాన్ని ఎందుకు కల్పించలేదని నిలదీశారు. "మీ నాయకుడు కేటీఆర్ కు మైనార్టీలపై ప్రేమలేదని మీరు బహిరంగంగా ఒప్పుకుంటున్నట్లేనా?" అని ప్రశ్నించారు.

హుజురాబాద్ పట్టణ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటికీ, సీనియర్ మైనార్టీ నాయకులు ఉన్నప్పటికీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వలేదని ఆరోపించే హక్కు ఎమ్మెల్యేకు లేదన్నారు. గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో కనీసం కో-ఆప్షన్ సభ్యుడిని కూడా నియమించలేని పరిస్థితిలో ఉన్న వారు ఇప్పుడు మైనార్టీలపై కాపట ప్రేమ నటించడం ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందనే ఆరోపణల్లో వాస్తవం లేదని ఇమ్రాన్ స్పష్టం చేశారు. మైనార్టీ సోదరులను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నదే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. రాజకీయ అవసరాల కోసం కులమతాలను వాడుకుని, అవసరం ముగిసిన తర్వాత మాట మార్చే నాయకులను ప్రజలు బాగా గమనిస్తున్నారని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలకు భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఇమ్రాన్ పేర్కొన్నారు.

# బెడెన్ పావెల్ 169 జయంతి





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 22:** గోదావరిఖని బెడెన్ పావెల్ పార్క్ ఆదివారం భారత్ స్కాట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ 169 జయంతి, వరల్డ్ థింకింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా ఆర్.జి1 యస్.ఓటు జియం కే.చంద్రశేఖర్ హాజరై బెడెన్ పావెల్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత్ స్కాట్ అండ్ గైడ్స్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కాట్ అండ్ గైడ్స్ లతో శాంతి ప్రగతి యాత్ర చేసారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిది యస్.ఓ.టు జియం మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో బెడెన్ పౌల్ గారు ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్ల సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని మరియు దేశ సేవాలో విద్యార్థి దశ నుండి ఒక సైనిక వ్యవస్తవలే విద్యార్థులను భారత్ స్కాట్ అండ్ గైడ్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తూ దేశం గర్వించదగ్గ వారి ఆదర్శాలను కొనసాగిస్తూన్నారని వీరి సేవలు మరువలేనివని కొనియాడారు. స్కాటింగ్ గురించి వివిధ మెలుకువలు, ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భముగా ఆదివారం కుడా పాల్గొన్న స్కాట్ అండ్ గైడ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి, ఉదయం నుండి సాయంత్రం వరకు స్కాట్స్ మరియు గైడ్స్ కు వివిధ ఆటల పోటీలు, శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమములో అధికారుల సంఘం అధ్యక్షులు కోలా మల్లేశం, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, స్కాట్స్, గైడ్స్ గట్టుమల్లు, కె.బుచ్చయ్య, ఎ.దేవేందర్. డి.కుమార్, జే.రవీందర్, సాంబయ్య, ఎం.డి. భషీర్, నిజాముద్దీన్, శశికళ, లక్ష్మి కుమార్, జ్యోతి, నీలిమ, పద్మజ, పాఠశాలల స్కాట్ మరియు గౌడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# జమ్మికుంట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సత్కారం....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, ఫిబ్రవరి 22**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీఫ్), వైస్ చైర్మన్, 21వ వార్డు సభ్యుడు చింతల శ్రీను లను జమ్మికుంట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ఓ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం హర్షోల్లాస వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధికి సమగ్ర దృష్టితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మున్సిపాలిటీ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్‌లు, మెడికల్ షాపులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ యంత్రాంగం సహకారం అవసరమని పేర్కొన్నారు.




పట్టణంలో పారిశుద్ధ్యం, శుభ్రత, చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, డ్రైనేజ్ లైన్లను శుభ్రపరిచే పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో నిల్వ నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలను నియమితంగా నిర్వహించాలన్నారు.

అలాగే ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ముఖ్య కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రుల సమీప ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలు కూడా అత్యవసరమని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీఫ్) మాట్లాడుతూ, పట్టణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. మెడికల్ అసోసియేషన్ సూచనలను సానుకూలంగా స్వీకరిస్తూ, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ చింతల శ్రీను కూడా మాట్లాడుతూ, ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాప్ యజమానులు, పట్టణ ప్రముఖులు, యువ నాయకులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సత్కార కార్యక్రమం అనంతరం పరస్పర చర్చలు, అభిప్రాయ మార్పిడి కార్యక్రమం కూడా జరిగింది.

పట్టణ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అందరూ సంకల్పించారు.

# రెడ్డిపల్లిగ్రామంలోని విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను తీర్చిన రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 22**



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తో తక్కువ వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ గ్రామంలో తక్కువ వోల్టేజ్ తో సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఇట్లో ఎలక్ట్రిక్ వస్తువులు రిపేర్ ప్రమాదాలు ఘటనలను దృష్టిలో ఉంచుకొని నూతన సింగిల్ ఫేస్ బుడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రఘుపతి సెక్రెటరీ రమేష్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీసిబ్బందినాయకులు, ప్రజలు తదితరులు పాల్గొనారు

# భారత విద్యా ప్రదాత మౌలానా ఆజాద్

– యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:పిబ్రవరి 22**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉదృతపరిచి నాడు స్వాతంత్ర తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, ( ఎన్ ఎస్ యూ ఐ )కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యుబ్, పాషా, సల్లు బాబా, అశ్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వెల్దుర్తి కస్తూర్బా బాలికల పాఠశాలను ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 22**

గ్రామీణ, వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుకు దూరమైన ఎంతోమంది జీవితాల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు వెలుగులు నింపుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్లోని నిత్యావసర సరుకులను, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని. నిత్యావసర సరకులను సరఫరా చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం



భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రోగులకు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బంది విధిగా హాజరుకావాలని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మోహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 22**

భారత దేశ మొట్ట మొదటి ప్రధాని మంత్రి జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి గా ,భారత దేశ పార్టీ అధ్యక్షునీ గా భారత రత్న మౌలానా అబూల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విచ్చేసి తాజోద్దిన్ తో కలసి ఫోటో కు పూల




మాల వేసిన అనంతరం మాట్లాడుతూ భారత దేశంలో విద్య కు సంబంధించి ఎన్నో సంస్కరణలు తీసుకోవచ్చారనీ ,ఐఐటీ ,యూజీసీ ,గరీబీ హటావో అనే నినాదంతో ముందుకు సాగుతూ విద్యను ప్రతి గ్రామానికి వెళ్లి అభివృద్ధి చేశారనీ ,స్వతంత్ర ఉద్యమంలో 10 సంవత్సరాలు జైలు శిక్ష కూడ అనుభవించారనీ ,ఇలాంటి మహా నేత అడుగు జాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్ లయీఖ్ ఖాద్రీ సయ్యద్ ఖమరోద్దీన్ మొహమ్మద్ కలిమొద్దీన్ ఖాజా ఖాన్ ఈక్రమ్ సికిందర్ సలిమొద్దీన్ సాగర్ బషీర్ అబ్దుల్ బారి ఎండీ సలీం రాజ్ కుమార్ అజీం సయ్యద్ కరీం జమీల్ ఇమ్రాన్ ముజాహిద్ ఆరిఫ్ ఖాన్ ఇమ్రాన్ ఘనీ రమేష్ హనీఫ్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

# U-13 జూనియర్స్ , ఓపెన్ చెస్ టోర్నమెంట్ - ప్రారంభించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 22**



భగత్ నగర్ లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ & జూనియర్స్ చెస్ టోర్నమెంట్ ను ప్రారంభించి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ చెస్ ఎంతో మేధాశక్తిని పెంచుతుందని ప్రతి మనిషి తప్పకుండా నేర్చుకోవాల్సిన గేమ్ అని అన్నారు .కరీంనగర్ జీనియస్ చెస్ అనూప్ సేవలు గుర్తు చేస్తూ వేద భవన్, బాల కుటీర వంటి పిల్లలకు ఎంతమంది విద్యార్థులకు ఉచితంగా చెస్ నేర్పించడం గొప్పతనమని అన్నారు . తదుపరి చెస్ గేమ లో మొదటి ఎత్తున ప్రారంభించారు . ఈ కార్యక్రమం లో జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, పండుగ నాగరాజు, నూనె సాయికృష్ణ, డైరెక్టర్ అనూప్ కుమార్ కోఆర్డినేటర్ సృజన్ కుమార్ , చీఫ్ ఆర్బిటర్ అనిల్ ,వెంకన్న ,అకాడమీ కోచ్ లు అభిరామ్ ,రేవిక్ , ప్రభు , శ్రీనిజ, స్వాతి, సిరి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి

– గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహా యాదవ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 22**

మెదక్ జిల్లా శివంపేట మండలంగుండ్లపల్లి గ్రామంలో సర్పంచి పెంజర్ల మమత నరసింహనర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో మస్కూరి సరిత ప్రేమ్ దాస్ ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభం చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడో తారీకు జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుపేద ప్రజలకు సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా వారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నగదు సదుపాయాన్ని కల్పిస్తుందని ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీని మాట తప్పకుండా వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ



ఇండ్లు పూర్తి అవ్వడంతో ఇందిరమ్మ ప్రారంభించి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నెరవేరిందని ఆయన అన్నారు రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టే విధంగానే తెలంగాణకాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే ప్రయత్నంలోనే ఉంటే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక లేనిపోనీ ఆరోపణలు చేస్తున్నారా తప్ప పది సంవత్సరాలు తిన్న ప్రాణం పదవి అనుభవించిన కుళ్ళు కుతంత్రాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు అలాంటి ఆరోపణలు ప్రతిపక్ష నాయకులు మానుకోవాలని పత్రికాముఖంగా వారికి తెలియజేస్తున్నామని రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల్లోకూడా మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పరిపాలన సాగుతుందని కంఠం ముక్తంగాతెలియజేస్తున్నానని ఆయన తెలియజేశారు

కార్యక్రమంలో చింతల వెంకట్ రామ్ రెడ్డి మాధవ రెడ్డి నవీన్ గుప్తా పాము బండ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి గోమారం సర్పంచ్ ఆంజనేయులు సర్పంచుల పోరు అధ్యక్షుడు మురళి దంతాలపల్లి సర్పంచ్ మమత నర్సింలు మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ వార్డ్ మెంబర్స్ ఉప్పునూతల దత్తు గౌడ్ మస్కూరి సంతోష పరశురాం దేవుని రేణుక నర్సింలు ఇందూరి రాజు ఉప్పునూతల సత్యనారాయణ ఎండి గ్రామ పెద్దలు వంచ సత్యనారాయణ రెడ్డి తాళ్ల శ్రీనివాస్ చిత్తబోయిన శ్రీనివాస యాదవ్ నక్కలపల్లి మల్లేష్ యాదవ్ బజారి నరసింహారెడ్డి ఎలికంటి వినోద్ కుమార్ హరి సట్టివిట్టల్ బజారి లక్ష్మారెడ్డి గడ్డం సతీష్ గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఇ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రామ్మోహన్ నాయుడిని తొలగించండి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడిని తక్షణమే పదవి నుండి తొలగించాలని కోరుతూ ఎన్‌సిపి (శరద్‌పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ ఏడాది జనవరి 28న బారామతి ఎయిర్‌పోర్టులో జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ సహా ఐదుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. ఒక కుట్రలో భాగంగానే నాటి ప్రమాదం జరిగిందని, విమానయాన సంస్థకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న టిడిపికి సన్నిహిత సంబంధాలున్నాయని ఆయన

ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని మోడీకి తన లేఖలో రోహిత్ విన్నవించారు. ఇదే విషయంపై ఆయన మీడియాతోనూ మాట్లాడారు. నాటి ప్రమాదం వెనుక రెండు కోణాలు వుండేందుకు అవకాశం వుందని అవి రాజకీయ లేదా వాణిజ్యపరమైన కోణాలు కూడా కారణం కావచ్చుని ఆయన పేర్కొన్నారు. వాటిల్లో ఏది కారణమనేది తేల్చుకోవాలని తమ పార్టీ ప్రయత్నిస్తోం దన్నారు. ఒక కుట్రలో భాగంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఎయిర్ చార్టర్ కంపెనీ విఎస్‌ఆర్‌కు ఇందులో ప్రమేయం వుందన్నారు. విఎస్‌ఆర్ కంపెనీ గురించి, రామ్మోహన్ నాయుడు పార్టీ తెలుగుదేశంతో దానికి గల సంబంధాల గురించి అనేక తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. అందువల్ల స్వతంత్ర, సమర్ధవంతమైన అధికారితో ఈ సంబంధాలపై దర్యాప్తు జరగాలన్నారు. ప్రాధాన్యతా ప్రాతిపదికన అంతర్జాతీయ సంస్థల సహకారం తీసుకోవాలని ఆ లేఖలో ఆయన సూచించారు. లేఖ ప్రతిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కూడా పంపారు. అజిత్ పవార్‌కు సన్నిహిత బంధువు అయిన రోహిత్ పవార్ మొదట నుండి ఈ ప్రమాదంలో కుట్ర కోణం వుందంటూ మీడియాతో మాట్లాడుతునే వస్తున్నారు. పారిశ్రామిక, రాజకీయ రంగాలకు చెందిన అనేకమంది పలుకుబడి కలిగిన వ్యక్తులు ఈ విఎస్‌ఆర్‌లో వున్నారని తన నిర్ధారణల్లో తేలిందన్నారు. ఈ కారణంగానే దర్యాప్తు పక్రియ పారదర్శకంగా జరగబోదని తాను భావిస్తున్నానన్నారు. విఎస్‌ఆర్‌కు సంబంధించి ఏ రీతిలోనైనా డిజిసిఎ రాజీ పడిందా లేదా అనే అంశంపై దర్యాప్తు జరిగే సమయంలో ఎలాంటి ప్రభావాలు లేదా జోక్యాలు లేకుండా చూడాలని కోరుతున్నట్లు రోహిత్ పవార్ ఆ లేఖలో కోరారు.

## రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ లో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నరాజా చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు
ఈ సందర్భంగా ్రాజ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దటైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని PAC చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి



ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్,చాంద్ పాషా, మన్సూర్, రాము, అన్వర్,తైసిన్, కాజా,అజార్, మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

## హార్వర్డ్ నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అరుదైన ఆహ్వానం



హైదరాబాద్ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు
హార్వర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన ఆహ్వానం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ అరుదైన ఆహ్వానం అందింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్? తొలిసారిగా నిర్వహిస్తున్న ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించాలని నిర్వాహకులు ఆహ్వాన లేఖను పంపించారు. ఈ ఏడాది మార్చి 27న హార్వర్డ్ స్కూల్ క్యాంపస్‌లోనే ఈ కార్యక్రమం జరగనుంది. భారత్? నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి ఒక్కరే ఈ సింపోజియం ఆహ్వానం అందుకోవటం విశేషం.

ఈ సింపోజియంలో 'AI as Infrastructure & Compute Power: Impact on Livability & Workforce" అనే ప్యానెల్‌లో ప్రసంగించాలని సీఎంను ఆహ్వానించారు. ఈ సెషన్‌లో డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూట్ కారిడార్స్ ప్రభావంపై ప్రధానంగా చర్చ జరగనుంది. ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఏఐ సిటీ అభివృద్ధి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, భూమి, విద్యుత్, నైపుణ్యాలు, నియంత్రణ, పెట్టుబడుల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రసంగించాలని సీఎంను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇటీవల అమెరికా పర్యటనలో నిర్వాహకులు సీఎంను ప్రత్యేకంగా కలిసి సింపోజియంపై చర్చించారు. ప్రభుత్వం, పరిశ్రమ, అకాడమియా రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఏఐ పాలన, జియోపాలిటిక్స్, నాలెడ్జ్ ఎకానమీ, ఎనేబ్లింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలపై చర్చించేందుకు ఈ సింపోజియం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## భారతదేశపు అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ 'గోయాజ్' , 24వ స్టోర్ దిల్‌సుఖ్‌నగర్‌లో వైభవంగా ప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 22. భారతీయ వెలుగు
ముఖ్య అతిథుల సమక్షంలో శనివారం ఫిబ్రవరి 21వ తేదీ ఉదయం గోయాజ్ నూతన షో రూం దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వేములూరి రాజేంద్ర కుమార్, రవితేజ వేములూరి, ప్రియాంక వేములూరి లతో పాటు గోయాజ్ డిస్ట్రిబ్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు. వెండి ఆభరణాల రంగంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తూ, దక్షిణాది అంతటా వేగంగా విస్తరిస్తున్న 'గోయాజ్', వినియోగదారులకు అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది.





**స్టోర్ విశేషాలు:**
విశాలమైన ప్రాంగణం: 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యంత విలాసవంతంగా ఈ స్టోర్‌ను తీర్చిదిద్దారు.
అద్భుతమైన కలెక్షన్స్: మునుపెన్నడూ చూడని రీతిలో వైవిధ్యభరితమైన మరియు ఆకర్షణీయమైన వెండి ఆభరణాల సేకరణ ఇక్కడ లభిస్తుంది.
ప్రారంభ ఆఫర్లు: ఫిబ్రవరి 21 నుండి మార్చి 15 వరకు కళ్లు చెదిరే ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

**ప్రత్యేక ప్రారంభ ఆఫర్లు :**
కొనుగోలు విలువ । లభించే ఉచిత గిఫ్ట్ వోచర్
రూ. 1,00,000 విలువైన ఆభరణాలు కొంటే రూ. 30,000 విలువైన వోచర్ ఉచితం
రూ. 50,000 విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తే రూ. 15,000 విలువైన వోచర్ ఉచితం
।రూ. 25,000 విలువైన ఆభరణాలు కొంటే రూ. 7,500 విలువైన వోచర్ ఉచితం
రూ. 10,000 విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తే రూ. 3,000 విలువైన వోచర్ ఉచితంగా పొందవచ్చు
త్వరలోనే మరిన్ని కొత్త నగరాల్లో తన శాఖలను ప్రారంభించేందుకు గోయాజ్ సిద్ధమవుతోంది. భారతదేశపు అతిపెద్ద వెండి ఆభరణాల బ్రాండ్ అందించే ఈ విలాసవంతమైన అనుభవాన్ని సొంతం చేసుకోవడానికి సిద్ధం కావాలని సంస్థ కోరుతోంది. మీ వెండి ఆభరణాల లగ్జరీ గమ్యస్థానం – గోయాజ్, దిల్‌సుఖ్‌నగర్.

## ముగిసిన సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్.



కరీంనగర్ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు
ప్రాంతీయ క్రీడా పాఠశాలలో మీూా కవ్వంపల్లి సత్యనారయణ గారి చేతుల మీదుగా 20.02.2026 రోజున ప్రారంభమైనటువంటి రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు వివిధ విభాగాలలో ఆల్ రౌండ్స్ విన్నెర్స్ గా నిలిచిన క్రీడాకారులు కరీంనగర్ కు చెందిన సుభాషిణి మోషేష్ యశ్విత రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఆరాధ్య శాన్విక హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మేహా రంగారెడ్డి డిస్ట్రిక్ట్ పి ఆకాష్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కే గౌతమ్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ జి సంజీవ్ కుమార్ గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు క్రీడలలో నైపుణ్యం పెంచుకొని జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి ఒలంపిక్ క్రీడలలో పాల్గొని జిల్లాకి, రాష్ట్రానికి ,దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఈూా శ్రీనివాస్ గారు, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ జనార్దన్ రెడ్డి గారు,ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి గారు,జిమ్నాస్టిక్ అధ్యక్షుడు నిరంజన చారి గారు సెక్రెటరీ బ్రహ్మ చారి గారు , రిటైర్డ్ ఈూా శివ గారు మరియు జిమ్నాస్టిక్ కోచ్ లు ఇందిరా, విక్రమ్ మరియు ఇతర కోచ్ లు ఆఫీసిబ్బంది, 17 జిల్లా ల నుండి వచ్చిన సుమారు 300 మంది అథ్లెట్ లు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ : రెండు రోజుల్లో 492 కేసులు నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 22: భారతీయ వెలుగు
నగర రోడ్లపై భద్రతను పటిష్టం చేసేందుకు మరియు ప్రమాదాలను నివారించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఫిబ్రవరి 20 మరియు 21 తేదీల్లో నగరవ్యాప్తంగా చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 492 మంది వాహనదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
పట్టుబడిన వారిలో వాహనాల విభజన ఈ క్రింది విధంగా ఉంది:
ద్విచక్ర వాహనాలు: 412 మంది
ఆటో రిక్షాలు (మూడు చక్రాల వాహనాలు): 29 మంది
కార్లు మరియు ఇతర భారీ వాహనాలు: 51 మంది
మద్యం మోతాదు (దీూజ ౹ావజవశ్రీం) వివరాలు:
పరీక్షల సమయంలో నమోదైన ఆల్కహాల్ మోతాదుల ఆధారంగా బుక్ చేసిన కేసుల వివరాలను పోలీసులు వెల్లడించారు:
30–50: 109 కేసులు
51–100: 205 కేసులు
101–150: 97 కేసులు
151–200: 47 కేసులు
201–250: 19 కేసులు
251–300: 04 కేసులు
300 పైన: 11 కేసులు
కఠిన చర్యలు తప్పవు:
మద్యం సేవించి వాహనాలు నడిపే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని (వతీశీ ౹శీశ్రీవతీఋఅఎవ) ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి పోలీసులకు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నిర్మలజగ్గారెడ్డి



హైదరాబాద్ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు
కంది మండలం లోని కాశీపూర్ గ్రామంలో సర్పంచ్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందులో పాల్గొన్న TGIIC చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్షల శుభాకాంక్షలు తెలియజేసిన నిర్మలా జగ్గారెడ్డి

## ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే సంఖ్యాబలంతో పనిలేదు

- **జగన్ తీరుపై చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ధ్వజం**
- **ప్రజలు ఇస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుంది**
- **అడుగుకుంటే వచ్చేది కాదని వెల్లడి**
- **గత నేతల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి**
- **రాజ్యాంగ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి**

చట్టసభల్లో ప్రజా సమస్యల ప్రస్తావనకు సంఖ్యాబలంతో పనిలేదని, సమస్యలపై పోరాడే చిత్తశుద్ధి ఉంటే చాలని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఆదివారం కోవూరు తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రతిపక్ష హోదా అనేది అడుగుకుంటే రాదని, ప్రజలు ఇస్తేనే వస్తుందని స్పష్టం చేశారు. సభలోని మొత్తం సభ్యులలో కనీసం 10 శాతం మంది ఉంటేనే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, 175 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీలో 18 మంది సభ్యులు ఉండాలని వివరించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి కనీస పరిజ్ఞానం లేకుండా ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని చెప్పడం సరికాదన్నారు. 1984లో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేవలం రెండు సీట్లు, 1991లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు రెండు సీట్లు వచ్చినా ఆ పార్టీలు సభకు వెళ్లి పోరాడాయని గుర్తు చేశారు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్య, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, చంద్ర రాజేశ్వరరావు, ఓంకార్, నర్రా రాఘవ రెడ్డి వంటి నాయకులు ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రజా సమస్యలపై అప్పటి ప్రభుత్వాలను గడగడలాడించారని తెలిపారు. 1999లో కాంగ్రెస్ పార్టీకి 26 సీట్లు మాత్రమే వచ్చినా, పీ జనార్ధన్ రెడ్డి ప్రతిపక్ష హోదా లేకున్నా శాసనసభ పక్ష నేతగా ప్రజల తరపున గళమెత్తారని పేర్కొన్నారు. 2019లో 23 సీట్లు వచ్చిన తెలుగుదేశం పార్టీని బలహీనపరిచి, చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష హోదాను తొలగించాలని చూసిన జగన్, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని హోదా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు.

## ఈ-వే బిల్లుతో బంగారు వ్యాపారస్తులకు భద్రతా సమస్యలు

- **ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అసోసియేషన్ వినతి**
- **అధిక విలువైన సరుకు వివరాల వెల్లడితో ప్రమాదం**
- **దోపిడీలు జరిగే అవకాశం ఉందని ఆందోళన**
- **చిన్న, అసంఘటిత కార్మికులకు సాంకేతిక ఇబ్బందులు**
- **రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్న ఈ–వే బిల్లు వల్ల బంగారు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని నెల్లూరు



బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఎంపీని కలిసి ఈ అంశంపై వినతి పత్రం అందజేశారు. ఈ–వే బిల్లు ప్రవేశపెడితే ఎదురయ్యే పలు ఆచరణాత్మక సమస్యలను వారు వివరించారు. అధిక విలువైన సరుకుల తరలింపులో భద్రతా సమస్యలు తలెత్తుతాయని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో పోర్టల్‌లో సున్నితమైన సరుకు వివరాలను బహిర్గతం చేయడం వల్ల దోపిడీలు జరిగే వీలుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రాణాలకు, వాణిజ్యానికి ప్రమాదం కలిగిస్తుందని తెలిపారు.
ఈ రంగం ఎక్కువగా చిన్న, అసంఘటిత, చదువురాని కార్మికులపై ఆధారపడి ఉంటుందని, వారు ఇ–వే బిల్లులను రూపొందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. రోడ్డు, రైలు, స్థానిక రవాణా వంటి బహుళ మార్గాల ద్వారా వస్తువుల రవాణా జరుగుతున్న నేపథ్యంలో, సాంకేతిక మౌలిక సదుపాయాలు లేని సాంప్రదాయ క్యారియర్‌లకు నిజ–సమయ నవీకరణ అసాధ్యమని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ–వే బిల్లు అమలు ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు శాంతి లాల్ జైన్, కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సత్యం, ఆంజనేయులు, ఇతర సభ్యులు ఉన్నారు.

# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు

**కొమురవెల్లి ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి జరిగిందని మాజీమంత్రి, అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఆలయం వద్ద సరైన రోడ్లు, త్రాగునీరు, వసతి సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల వ్యయంతో



అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు వసతి సౌకర్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, దానిని దృష్టిలో ఉంచుకొని 50 కాటేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం 80 శాతం వరకు నిర్మాణ పనులు జరిగాయని తెలిపారు. భక్తుల మొక్కుల ద్వారా స్వామికి వచ్చిన ఆదాయంతో స్వామికి బంగారు కిరీటం చేయించినట్లు వివరించారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల వలన వేలల్లో ఉన్న స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల



సంఖ్య లక్షల్లోకి చేరిందని చెప్పారు. గతంలో స్వామి వార్షిక ఆదాయం 50 లక్షల రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు 22 కోట్ల రూపాయల కు పెరిగిందని చెప్పారు. స్వామి వారి ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కోసం మాత్రమే ఖర్చు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అవుతున్నా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అన్నారు. 50 కాటేజీల మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా 100 కాటేజీలను నిర్మిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే 100 కాటేజీల నిర్మాణం చేపట్టి భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. సుదూర ప్రాంతాల భక్తుల ను దృష్టిలో ఉంచుకొని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి రైల్వే స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని, రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తయినప్పటికీ రైళ్ళు ఆగడం లేదని తెలిపారు. కొమురవెల్లి స్టేషన్ లో రైళ్ళను ఆపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే స్టేషన్ అందుబాటులో కి వస్తే దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం గా ఉంటుందని చెప్పారు.కొండ పోచమ్మను దర్శించుకున్న తలసాని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట

# ఎమ్మెల్యే సొంత బాబాయి పార్టీ మారడంతో సంచలనంగా మారిన కుత్బుల్లాపూర్ రాజకీయం

- ఎమ్మెల్యే సొంత బాబాయి కె ఎం గౌరీష్ బి.ఆర్.ఎస్ పార్టీకి గుడ్ బై
- కుమారుడు గిరిధర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎల్‌పీ విప్, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద సొంత బాబాయి, మాజీ కార్పొరేటర్ కె ఎం గౌరీష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన కుమారుడు గిరిధర్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంచలనంగా మారింది. కుటుంబ రాజకీయ అనుబంధాల మధ్య ఈ మార్పు చోటుచేసుకోవడం రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు గౌరీష్ తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వేదికగా కాంగ్రెస్ పార్టీ కనిపించిందని ఆయన పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షుడు సమక్షంలో గౌరీష్‌కు పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ, గౌరీష్ వంటి సీనియర్ నాయకుడి చేరికతో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చేరికలో గణేష్ నగర్ డివిజన్‌కు చెందిన పలు బస్తీ అధ్యక్షులు, కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సొంత బాబాయి పార్టీ మారడం బీఆర్ఎస్ శ్రేణుల్లో




చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఈ పరిణామం ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా, కుటుంబ రాజకీయ నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ మార్పు కుత్బుల్లాపూర్ రాజకీయాలను మరింత వేడెక్కించే సంకేతాలను ఇస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

# జనసేన లో చేరిన జర్నలిస్ట్ సాంబ శివ రెడ్డి..

- దమ్మాయిగూడ డివిజన్‌లో రామ్ తళ్ళూరి ఆధ్వర్యంలో బీరం సాంబ శివ రెడ్డి జనసేన పార్టీలో ప్రవేశం..

**కీసర,ప్రతినిధి ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**

దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తళ్ళూరి ఆధ్వర్యంలో స్థానిక యువ నాయకుడు బీరం సాంబ శివ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రామ్ తళ్ళూరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావడం ఆనందకరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. బీరం సాంబ శివ రెడ్డి లాంటి



యువ నాయకుల చేరికతో దమ్మాయిగూడ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీరం సాంబ శివ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని, ప్రజలకు న్యాయం చేసే రాజకీయాల కోసం తాను ఈ పార్టీలో చేరినట్లు తెలిపారు. దమ్మాయిగూడ డివిజన్ అభివృద్ధి, యువతకు అవకాశాలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు నినాదాలతో ప్రాంతాన్ని



మార్మోగించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేరడం జనసేనకు స్థానికంగా కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రచార కార్యదర్శి ఆర్.కే సాగర్, తెలంగాణ రాష్ట్ర ఎస్.టీ స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షులు సంపత్ నాయక్, కత్తి, జనసేన నాయకులు సర్వేశ్వర్ రావు, సాయి, రమేష్, వీరామహిళలు పద్మజ, అరుణా, లక్ష్మి తదితరులు పాల్గొని సాంబ శివ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు, అభిమానులు హాజరై ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.

# దివంగత వైయస్సార్ కృషితో...

- ప్రధాన పట్టణాలకు దీటుగా రూపుదిద్దుకుంటున్న గజ్వేల్
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి

**గజ్వేల్ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**

దివంగత వైయస్సార్ కృషి ఫలితంగా రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు దీటుగా గజ్వేల్ ప్రాంతం రూపుదిద్దుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో తూప్రాన్, ములుగు ప్రాంతాలు పరిశ్రమల స్థాపనకు



కేంద్ర బిందువుగా మారగా, మారుతున్న పరిస్థితుల్లో గజ్వేల్, వర్గల్ మండలాల్లో సైతం పరిశ్రమలు విస్తరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా జంట నగరాలకు సమీపంలో ఉండడం కలసి వస్తుండగా, రైల్వే లైన్, నూతన రోడ్ల నిర్మాణం వంటి వసతులు ఇందుకు దోహదపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు తమ వాణిజ్య వ్యాపార విపణిలు ప్రారంభించగా, త్వరలోనే ఊహించని అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని పరిశ్రమలను తరలిస్తుండడంతో గజ్వేల్ ప్రాంతానికి కలిసి వచ్చే అంశంగా మారిందని, దీంతో నిరుద్యోగ యువతకు చక్కటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, నేతలు నాయిని యాదగిరి, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, నేత నాగరాజు, వెంకట్ గౌడ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటాం

- కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్

**గజ్వేల్, ఫిబ్రవరి 22,భారతీయ వెలుగు**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ తెలిపారు. తనను విశ్వసించి ఆదరించిన వార్డు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిల ఆశీర్వాదంతో, వార్డు ప్రజల పూర్తి మద్దతుతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో 15వ వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా అహర్నిశలు పనిచేస్తానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని వారు స్పష్టం చేశారు. అనంతరం నక్క రాములు గౌడ్ మిత్రులు వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కృష్ణ, మహేందర్, బాబు, మహేష్, వీరేశం గుప్తా, శ్రవణ్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహనా



**గజ్వేల్ ఫిబ్రవరి 22 భారతీయ వెలుగు**

గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంయుక్తంగా కలసి గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో ప్రజలకు వాహనదారులకు ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల, గురించి అవగాహన కల్పించడం జరిగింది కమీషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం ARRIVE-ALIVE రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో వాహనదారులకు, ప్రజలకు ఆటో డ్రైవర్లకు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహానానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. మరియు ఆటోలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కు చేయవద్దని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని మద్యం సేవించి ఆటోలు నడిపి మీ ప్రాణాల తో పాటు ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో నెట్టకూడదని, వారికి చెప్పడం జరిగింది, ఆటల్లో లౌడ్ సౌండ్ స్పీకర్స్ పెట్టి ఆటోలు నడిపితే, పరిమితికి మించి వాహనదారులను ఎక్కించుకొని నడిపిన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది.రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రమాదరహిత సమాజంలో మీరు కూడా భాగస్వామి కావాలని సూచించారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిబ్బంది, గజ్వేల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే తమ లక్ష్యం

– ఈ అభ్యాస అకాడమీ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్రి



**గజ్వేల్ ఫిబ్రవరి 22,భారతీయ వెలుగు**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ఈ అభ్యాస అకాడమీ దృష్టి సారించినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్రి పేర్కొన్నారు. గజ్వేల్ లో ఆదివారం జిడిఆర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన లేవల్ – 2 ప్రతిభా పరీక్షలకు విశేష స్పందన లభించగా, ఇందుకు ఈ అభ్యాస అకాడమీ అనుబంధ పాఠశాలలు దృష్టి సారించినట్లు చెప్పారు. రెండు దశల్లో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తుండగా, తొలి దశలో రాష్ట్రంలోని 275 అనుబంధ పాఠశాలల్లో నిర్వహించి 25 వేలకు పైగా విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ ప్రతి తరగతి నుండి 1, 2, 3 ర్యాంకులు సాధించిన 12 వేలకు పైగా విద్యార్థులకు రెండవ దశ ప్రతిభా పరీక్షలను రాష్ట్రం లోని 15 కేంద్రాల్లో ఏక కాలంలో కే సాట్ ఒలంపియాడ్
ఓఎంఆర్ విధానంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే రెండవ దశలో రాష్ట్ర స్థాయిలో 1, 2, 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్ లో 12వ అభ్యాసోత్సవ్ నిర్వహించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఈ అభ్యాస్ అకాడమీ తెలంగాణ ప్రాంత సీఈఓ మణికంఠ పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక నైపుణ్యం, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం లక్ష్యమని వారు వివరించారు.

# మసీదుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించిన:

– ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)


**ఉప్పల్,భారతీయ వెలుగు**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాత్రి ప్రార్థనల సమయాల్లో మసీదుల్లో దోమల సమస్య లేకుండా చూడాలనే ఉద్దేశంతో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం రాత్రి ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో ఉప్పల్ పరిధిలోని ప్రధాన మసీదుల్లో ఫాగింగ్ స్ప్రే కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బీరప్పగడ్డ ప్రాంతంలోని ఏక్ మినార్ మసీదు, బీరప్పగడ్డ మసీదు, కళ్యాణిపురి మసీదు సహా ఇతర మసీదుల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టారు. రంజాన్ రాత్రి నమాజ్‌ల సమయంలో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ నెలలో భక్తుల ఆరోగ్యం మరియు సౌకర్యం తమ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ మేరకు స్థానిక ప్రజలు మరియు మసీదు కమిటీ సభ్యులు ఇర్షాద్ ఖాన్( ఉప్పల్ ఖాన్ )చేసిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం ఫిబ్రవరి 23, 2026

# మళ్లీ కలిశారు... మరి హీరో ఎవరు?



సినీ ప్రయాణం ఆరంభమైన తొలి రోజుల్లో అగ్ర కథానాయకులు రజనీకాంత్ – కమల్‌హాసన్ కలిసి పదుల సంఖ్యలో సినిమాలు చేశారు. పలు భాషల్లో ఆ సినిమాలు విడుదలై విజయాల్ని అందుకున్నాయి. అగ్ర కథానాయకులు అయ్యాక వీరి కలయికలో సినిమాలు రాలేదు. ఈ ఇద్దరూ కలిసి నటించనున్న సినిమా కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు అభిమానులు. 47 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ ఇద్దరి కలయికలో సినిమా రూపొందుతోంది. కమల్‌హాసన్ వర్సెస్ రజనీకాంత్ అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. శనివారం ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేకమైన వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. హీరో ఎవరు? అనే ప్రశ్నతో ముగిసే ఆ వీడియోలో కమల్‌హాసన్, రజనీకాంత్‌తోపాటు దర్శకుడు నెల్సన్, సంగీత దర్శకుడు అనిరుధ్ కనిపించారు. "భారతీయ సినిమాకి ఇవి చారిత్రక క్షణాలు. ఇద్దరు దిగ్గజ కథానాయకుల కలయికలో సినిమాని నిర్మిస్తుండడం గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ సినిమాని ఎంతో బాధ్యతగా తీసుకుని రూపొందిస్తున్నాం. ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతిని పంచుతామ"ని నిర్మాణ వర్గాలు చెప్పాయి. నెల్సన్ గతంలో రజనీకాంత్‌తో 'జైలర్' తీసి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 'జైలర్ 2' చేస్తున్నారు. ఆ వెంటనే కమల్ – రజనీకాంత్ కలయికలో సినిమాని రూపొందిస్తుండడం విశేషం.

## ట్రైలర్‌తో ధురంధర్ 2 యాక్షన్ ట్రీట్?



గతేడాది బాక్సాఫీసు వద్ద వసూళ్ల మోత మోగించిన 'ధురంధర్' సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీప్రియులు. ఇప్పుడు వారందరికీ ట్రైలర్‌తో మరోసారి యాక్షన్ హంగామాని రుచి చూపించడానికి సన్నాహాలు చేస్తోందట చిత్రబృందం. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమే 'ధురంధర్ 2'. ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను మార్చి మొదటి వారంలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. "ధురంధర్ 2'.. ప్రతి సన్నివేశంలోనూ మొదటి భాగాన్ని మించేలా ఉంటుంది. ఇప్పుడు రాబోయే ట్రైలర్ యాక్షన్ ట్రీట్‌లా ఉంటుంది అభిమానులకు. యాక్షన్ నుంచి భావోద్వేగాల వరకూ.. ప్రతిదీ మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుంద"ని రణ్‌వీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ సీక్వెల్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.

## బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు!

హాలీవుడ్, బాలీవుడ్.. ఈ రెండు పరిశ్రమలలో పనిచేయడం తనకెంతో సంతోషమని అంటోంది అందాల తార ప్రియాంక చోప్రా. త్వరలో 'వారణాసి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోందీ భామ. మరోవైపు హాలీవుడ్ చిత్రాలతోనూ బిజీగానే గడుపుతోంది. ఇందులో భాగంగానే ఆమె నటించిన 'ది బ్లఫ్' ఈ నెల 25న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక హాలీవుడ్‌కి వెళ్లడం గురించి తన మనసులోని మాటల్ని బయట పెట్టింది. "నేను బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు. హిందీ చిత్రాలలో పనిచేస్తున్నప్పుడు కొన్ని కారణాల వల్ల నాకు పరిమితమైన అవకాశాలు వచ్చాయనే భావన కలిగింది. ఒక నటిగా నాకు ఉత్సాహాన్నిచ్చే ప్రాజెక్టులను వెతకడంలో చాలా ఒత్తిడికి గురయ్యాను. ఇలాంటి పరిస్థితుల్లో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టాను. నాకు భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం. మళ్లీ ఇక్కడ 'వారణాసి' చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. హాలీవుడ్, బాలీవుడ్ ఈ రెండింటిలో ఒకదాన్నే ఎంచుకోమంటే... దానికి అస్సలు ఇష్టపడను. ఈ రెండు పరిశ్రమల సంస్కృతులు ఎలా భిన్నంగా ఉంటాయో.. పని చేయడం కూడా అలాగే విభిన్నంగా ఉంటుంది. ఇలా ఒకే సమయంలో రెండు చోట్లా పనిచేయడం ఓ సరదా అనుభవం" అని చెప్పుకొచ్చింది ప్రియాంక.





## అసౌకర్యంగా అనిపించేది: మరోసారి సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ కామెంట్స్

నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.

ఎవరితోనూ గొడవపడలేదు..

కంగనా రనౌత్- తాప్సీకి మధ్య విభేదాలు తలెత్తాయంటూ గతంలో వార్తలొచ్చాయి. దీనిపై స్పందిస్తూ "ఇద్దరు వ్యక్తులు గొడవ పడితేనే ఫైట్ అంటుంటాం. కానీ, నేను ఎప్పుడూ ఎవరితోనూ గొడవపడలేదు. ఆమెకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆమె సోదరి నన్ను 'చీప్ కాపీ' అని వ్యాఖ్యానించింది. ఒకవేళ కంగనా గొప్ప నటి అయితే.. చీప్ కాపీ అని పిలిపించుకోవడంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు" అని తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ప్రస్తుతం బాలీవుడ్‌కి పరిమితమైన తాప్సీ.. దక్షిణాది చిత్ర పరిశ్రమపై గతంలో పలుమార్లు కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. సౌత్‌లో నటించడం వల్ల తనకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఇక్కడ స్టార్ హీరోయిన్‌గా కొనసాగినప్పటికీ సంతృప్తి అనిపించిన క్యారెక్టర్స్ లభించలేదన్నారు. తెలుగు మూవీ 'ఝుమ్మంది నాదం'తో ఆమె హీరోయిన్‌గా పరిచయమయ్యారు. టాలీవుడ్‌లో ఆమె చివరి సినిమా 2022లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్'.



## ఒకేసారి నాలుగు చిత్రాలతో విక్రమ్

పాత్రలతో ప్రయోగాలు చేసే కథానాయకుల్లో ముందు వరుసలో ఉంటారు హీరో విక్రమ్. ఈ మధ్య కాలంలో 'తంగలాన్', 'వీర ధీర శూర్' లాంటి వైవిధ్యమైన సినిమాలతో అలరించినా.. ఏదీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది. కానీ ఈ ఏడాది అదిరిపోయే కథలతో రావడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారాయన. తాజాగా విక్రమ్.. ఒకేసారి నాలుగు చిత్రాల్ని ప్రకటించి సినీప్రియుల్ని ఆశ్చర్యపరిచారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాల్ని పూర్తిగా వెల్లడించనప్పటికీ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయం గురించి ఓ పోస్ట్ పెట్టారాయన. "కొన్నిసార్లు నిశ్శబ్దం కూడా ఒకలాంటి ప్రిపరేషన్ లాంటిదే. ఈ సంవత్సరం నన్ను కదిలించే కథల కోసం ఎదురుచూస్తూ గడిపాను. నేను ఎంతో ఆరాధించే దర్శకులతో విభిన్నమైన నాలుగు చిత్రాలతో రాబోతున్నాను. ఈ ప్రయాణాలను మీతో పంచుకోవడానికి వేచి ఉండలేన"ని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. మరి ఆ 4 సినిమాల కథలు, దర్శకుల వివరాలు తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131